జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 204 | హైదరాబాద్, మే 12 బుధవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# నేటి నుండి లాక్‌డౌన్

## తెలంగాణలో లాక్‌డౌన్ మార్గదర్శకాలు విడుదల






హైదరాబాద్,మే 11, ప్రజాపాలన ప్రతినిధి:లాక్ డౌన్ మార్గదర్శకాలను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. వ్యవసాయ ఉత్పత్తికి సంబంధించిన పనులు, అనుబంధ రంగాలు, వ్యవసాయ యంత్రాల పనులు, రైస్ మిల్లుల నిర్వహణ, సంబంధిత రవాణా, ఎఫ్.సి.ఐ.కి ధాన్యం పంపడం, ఫెర్టిలైజర్, సీడ్ షాపులు, విత్తన తయారీ కర్మాగారాలు తదితర అన్నిరకాల వ్యవసాయ రంగాలకు లాక్ డౌన్ వర్తించదని మార్గదర్శకాల్లో పేర్కొంది. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోళ్లను యథావిధిగా కొనసాగించాలని క్యాబినెట్ నిర్ణయించింది. వైద్య రంగంలో ఫార్మాసూటికల్ కంపెనీలు, వైద్య పరికరాల తయారీ కంపెనీలు, మెడికల్ డిస్ట్రిబ్యూటర్లు, మెడికల్ షాపులు, అన్నిరకాల వైద్య సేవలు, ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానాలు, వారి వారి ఉద్యోగులు, సిబ్బందికి ప్రత్యేక పాసులిచ్చి, వాహనాలకు అనుమతిస్తారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ యథావిధిగా సాగుతుంది. విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ వ్యవస్థలు, వాటి అనుబంధ కార్యకలాపాలు యథావిధిగా పనిచేస్తాయి. జాతీయ రహదారుల మీద రవాణా యథావిధిగా కొనసాగుతుంది. జాతీయ రహదారులపై పెట్రోల్, డీజిల్ పంపులు నిరంతరం తెరిచే ఉంటాయి. కోల్డ్ స్టోరేజీ, వేర్ హౌసింగ్ కార్యకలాపాలకు మినహాయింపు.. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు మినహాయింపు ఇచ్చారు. ఉపాధి హామీ పనులు యథావిధిగా కొనసాగుతాయి. ప్రభుత్వ కార్యాలయాలు 33శాతం సిబ్బందితో పనిచేస్తాయి. గత లాక్ డౌన్ సమయంలో మాదిరిగానే బ్యాంకులు, ఏటీఎంలు యథావిధిగా పనిచేస్తాయి. అన్ని ముందస్తు అనుమతులతో జరిపే పెండ్లిళ్లకు గరిష్టంగా 40 మందికి మాత్రమే అనుమతినిచ్చారు. అంత్యక్రియల సందర్భంలో గరిష్టంగా 20 మందికి మాత్రమే అనుమతి ఉంది. తెలంగాణ చుట్టూ.. రాష్ట్రాల సరిహద్దుల్లో చెక్ పోస్టుల ఏర్పాటుకు నిర్ణయించారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు అన్నిరకాల మెట్రో, ఆర్టీసీ ప్రజా రవాణా అందుబాటులో ఉంటుంది. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు రేషన్ షాపులు తెరిచే ఉంటాయి. కుకింగ్ గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్ సరఫరా యథావిధిగా కొనసాగుతుంది. సినిమాహాళ్లు, క్లబ్బులు, జిమ్ లు, స్విమ్మింగ్ పూల్స్, అమ్యూజ్ మెంట్ పార్కులు, స్పోర్ట్స్ స్టేడియంలు మూసి వేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. పైన తెలిపిన మినహాయింపులను పూర్తిస్థాయిలో కోవిడ్ నిబంధనలను అనుసరించి కఠినంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని డీజీపీని క్యాబినెట్ ఆదేశించింది.

### లాక్‌డౌన్ కొనసాగింపుపై సస్పెన్స్..

హైదరాబాద్: మే 20న మళ్లీ తెలంగాణ కేబినెట్ మరోసారి సమావేశంకానుంది. లాక్‌డౌన్ కొనసాగించే విషయంపై అదే రోజు నిర్ణయం తీసుకోనున్నారు. టీకా కొనుగోలు కోసం గ్లోబల్ టెండర్లు పిలవాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్రైవేట్‌లోనూ రెమ్‌డెసివిర్, ఆక్సిజన్, కరోనా మందుల్ని అందుబాటులోకి తేవాలని సీఎస్‌ను తెలంగాణ కేబినెట్ ఆదేశించింది. అన్ని జిల్లాల్లో మంత్రుల అధ్యక్షతన కమిటీ వేయాలని నిర్ణయించారు. కలెక్టర్, డీఎంహెచ్‌వో, ఆస్పత్రుల సూపరింటెండెంట్లు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లతో కమిటీ వేయాలని కూడా నిర్ణయం తీసుకున్నారు.

(మిగతా 3లో...)

# గోవాలో విషాదం..

## 4 గంటల్లో 26 మంది కరోనా రోగులు మృతి



పనాజీ,మే 11, ప్రజాపాలన ప్రతినిధి: గోవాలో కరోనా వైరస్ విజృంభణ కొనసాగుతూనే ఉంది. గోవా మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో మంగళవారం తెల్లవారుజామున 2 గంటల నుంచి 6 గంటల మధ్యలో 26 మంది కరోనా రోగులు చనిపోయినట్లు ఆ రాష్ట్ర ఆరోగ్య మంత్రి విశ్వజిత్ రాణే హైకోర్టుకు తెలిపారు. అయితే కరోనా రోగులు మరణించడానికి గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు. ఆస్పత్రిలో ఆక్సిజన్ కొరత లేనప్పటికీ, రోగులు చనిపోవడానికి గల కారణాలను విశ్లేషిస్తున్నారు. సోమవారం 1200 జంబో సిలిండర్ల ఆక్సిజన్ అవసరమైనప్పటికీ 400 మాత్రమే సరఫరా చేశారని తెలిపారు.గోవా మెడికల్ కాలేజీలో కొనసాగుతున్న కరోనా ట్రీట్‌మెంట్‌పై విచారణ చేసేందుకు ముగ్గురు నోడల్ అధికారులతో ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఆక్సిజన్ కొరత ఉంటే దాన్ని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించాలని సీఎం ప్రమోద్ సావంత్ ఆ కమిటీని ఆదేశించారు. ఇక గోవా మెడికల్ కాలేజీలో వార్డుల వారీగా ఆక్సిజన్‌ను అందించే మెకానిజమ్‌పై చర్చిస్తామని సీఎం తెలిపారు. గోవా మెడికల్ కాలేజీ ఆస్పత్రిని సీఎం ప్రమోద్ సావంత్ మంగళవారం సందర్శించి, కరోనా రోగులకు అందుతున్న సేవలను దగ్గరుండి పరిశీలించారు. వైద్య సేవలు ఎలా ఉన్నాయని రోగులను అడిగి తెలుసుకున్నారు.




# మొత్తాన్నీ వీడియో తీయండి..

## సీపీలకు హైకోర్టు ఆదేశాలు

హైదరాబాద్,మే 11, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో లాక్‌డౌన్ ప్రకటన నేపథ్యంలో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లకు హైకోర్టు కీలక సూచనలు చేసింది. లాక్‌డౌన్ కారణంగా వెసులుబాటు కల్పించే సమయం మొత్తాన్ని వీడియో గ్రఫీ చేయాలని మూడు కమిషనర్లేటకు స్పష్టమైన ఆదేశాలిచ్చింది. కోవిడ్ నిబంధనలు పాటిస్తున్నారా? లేదా? అన్నది ఆయా పీఎస్ పరిధిలో వీడియో గ్రఫీ చేయాలని ఆదేశించింది. కోవిడ్ నిబంధనలను పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని కోరింది.

# అప్పులే శరణ్యమా..?

హైదరాబాద్, మే 11, ప్రజాపాలన ప్రతినిధి:ప్రస్తుతం రాష్ట్ర ఖజానా పరిస్థితి అయోమయంగానూ, అంతకు మించిన గందరగోళంగానూ ఉంది. కరోనా నేపథ్యంలో ఒకవైపు అత్యవసర వైద్య సేవలు, ఆస్పత్రుల్లో మౌలిక వసతుల కల్పన కోసం నిధులు వెచ్చించాల్సి వస్తుండగా.. మరోవైపు సాధారణ పరిపాలనను సైతం కుంటుబడకుండా చూడాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఇదే సమయంలో రాత్రి పూట కర్ఫ్యూ, వ్యాపార, వాణిజ్యాలతోపాటు ఇతరత్రా అనేకాంశాలపై ఆంక్షలు కొనసాగుతుండటంతో ఆదాయం పడిపోయింది. ఈ క్రమంలో పాలనా బండిని లాగించేందుకు అప్పులే శరణ్యమనే విధంగా సర్కారు యోచిస్తున్నది. అయితే రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టి రెండు నెలలైనా కాకముందే రుణాల కోసం ఎదురు చూస్తే... మిగతా పది నెలల కాలం ఎలా గడుస్తుందా...? అనే మీమాంస ప్రభుత్వ పెద్దల్లో కొట్టు మిట్టాడుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం గత ఆర్థిక సంవత్సరం (2020-21)లో ఫిబ్రవరి నాటికి రూ.46,700 కోట్ల మేర అప్పులు చేసింది.

ఇది 2019 ఫిబ్రవరితో పోలిస్తే 30 శాతం ఎక్కువ. ఈ రకంగా ఏడాదికేడాది మన అప్పుల చిట్టా పెరుగుతున్నది. ఇదే సమయంలో 2020 మార్చితో ప్రారంభమైన కరోనా వ్యాప్తి... మధ్య మధ్యలో తగ్గుతూ, ఆ తర్వాత పెరుగుతూ ఇప్పుడు రెండో దశలో ఉధృత రూపం దాల్చింది. ఈ క్రమంలో గతేడాది మార్చి తర్వాత కుదుపులకు లోనైన ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి.. పడుతూ లేస్తూ డిసెంబరు వరకూ అతలాకుతలమైంది. నూతన సంవత్సరం ప్రారంభం నుంచి అది కాస్తంత కోలుకున్నది. ఈ తరుణంలో మళ్లీ మార్చి చివరి వారం నుంచి కోవిడ్ రెండో దశ ప్రారంభం కావటంతో పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. దీంతో అనివార్యంగా అప్పుల వైపు మొగ్గు చూపాల్సి వస్తున్నదని ఆర్థికశాఖ వర్గాలు చెబుతున్నాయి. ప్రభుత్వ బాండ్ల అమ్మకం ద్వారా ఎంతో కొంత ఆదాయాన్ని సమకూర్చుకునే అవకాశముందని ఆయా వర్గాలు తెలిపాయి. దీనిపై ముఖ్యమంత్రి స్థాయిలో త్వరలో విధానపరమైన నిర్ణయం తీసుకునే అవకాశముంది. తద్వారా ప్రభుత్వఉద్యోగులకు వేతనాలు, భత్యాలు, పింఛన్లు, వివిధ సబ్సిడీలకు నిధుల కొరత లేకుండా చూడాలని ప్రభుత్వం భావిస్తున్నది.



# అధికారులతో కలిసి కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్రావు డివిజన్లో విస్తృత పర్యటన



మేడిపల్లి, మే11 (ప్రజాపాలన ప్రతినిధి) : రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు అధికారులతో కలిసి డివిజన్లోని సమస్యలపై విస్తృతస్థాయి పర్యటన నిర్వహించారు. డివిజన్లోని కామాక్షి పురం, వాసవి నగర్ ,వివేక్ నగర్, ఎండోమెంట్ కాలనీ, ఓల్డ్ రామంతపూర్ కాలనీలలో ఎన్నో సంవత్సరాల నుండి డ్రైనేజీ సిస్టం (యూ జి డి) మంచినీళ్ల సమస్య ఉన్నందున ఈ కాలనీల వాసులు కార్పొరేట్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ ఉప్పల్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ అరుణకుమారి, ఈఈ నాగేందర్, డి ఈ నాగమణి, ఏఈ విగ్నేశ్వరీ శానిటేషన్ డిపార్ట్మెంట్ ఉపేందర్ జలమండలి అధికారులు మేనేజర్ సాయి బాబా, వర్క్ ఇన్స్పెక్టర్ కిషన్ లతో కలిసి కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్రావు డివిజన్లోని సమస్యలపై పర్యటించారు. ఈ కాలనీలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ అధికారులకు సూచించారు. సమస్యలన్నీ వారం రోజుల్లో పూర్తి చేస్తామని ఈఈ నాగేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డివిజన్ అధ్యక్షులు బండారు వెంకట్ రావు, ప్రధాన కార్యదర్శి సంకూర్ కుమారస్వామి, రేవు నరసింహ, నందకిషోర్ యాదవ్, శైలేందర్, ప్రభాకర్ రెడ్డి, కాలనీవాసులు తమ్మలి రవి, నారాయణ దాస్, కల్మ కళ్ళ లింగం, గోపాల్, పూల కృష్ణ, సుంకోజు శ్రీనివాస్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.




## కిక్కిరిసిన మద్యం దుకాణాలు

బొల్లారం, మే 11, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ ప్రభుత్వం పదిరోజుల పాటు లాక్ డౌన్ ప్రకటించిన వెంటనే బొల్లారంలోని మద్యం దుకాణాల వద్ద మందుబాబులు బారులు తీరారు. భౌతిక దూరం పాటించకుండా ఒక్కసారిగా మద్యం షాపులు జనంతో కిక్కిరిసిపోయాయి,అందులో ఓ వ్యక్తి మాట్లాడుతూ గత లాక్ డౌన్ సమయంలో ఒక్కసారిగా మద్యం దుకాణాలు బంద్ చేయటం వల్ల మద్యం బ్లాక్ మార్కెట్ లో అధిక ధరలకు కొని అప్పులుపాలైయ్యారని,దీన్నీ దృష్టిలో పెట్టుకుని ముందు జాగ్రత్త మద్యం ను కొనుగోలు చేస్తున్నామని అన్నారు.

## బారులు తీరిన జనం



పరిగి, 11 ప్రజాపాలన ప్రతినిధి : వికారాబాద్ జిల్లా, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు ప్రజల అలసత్వం కారణంగా బూడిదలో పోసిన పన్నీరు లా వృధా అవుతున్నాయి. మంగళవారం పరిగి నియోజక వర్గం దోమ మండల కేంద్రంలోని వైన్స్ షాపు వద్ద జనం భారీగా భారులు తీరారు.నేటి నుండి లాక్ డౌన్ దృష్ట్యా ఒక్క సారిగా జనాలు వైన్స్ వద్దకు చేరుకుని మందు కోసం భారులు తీరారు.అయితే ప్రభుత్వ నియమాలను తుంగలో తొక్కి భౌతిక దూరాన్ని పాటించకుండా కరోనా వ్యాప్తి కి కారణం అవుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు.అధికారులు స్పందించి ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## తెలంగాణాలో కరోనా టెస్టులు శాతం పెంచేలా చేయాలి

పాలేరు మే 11 ( ప్రజాపాలన ప్రతినిధి) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంతక్షణమే కరోనాని ఆరోగ్యశ్రీలో చేర్చాలి. 18 సం॥లు నిండిన ప్రతి ఒక్కరికి, కరోనా వ్యాక్సినేషన్ వేసేలా చేయాలి.ఈ కరోనా సమయంలో మిగతా రోగాలు ఉన్న వారికి, ఆరోగ్యశ్రీలో చాలా ఆసుపత్రులు వైద్యం చేయుటకు నిరాకరిస్తున్నాయి. ఎప్పటిలాగే ఆరోగ్యశ్రీలో అన్ని రోగాలకు వైద్యం చేయాలి.ప్రతి గ్రామంలో కరోనా వ్యాక్సిన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. ఆక్సిజన్ కిట్స్, బెడ్స్, రెమిడిసివిర్, టోసిలిజుమాబ్ మందులు అవసరం ఉన్నవారందరికి, అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. కరోనా మందుల కృత్రిమ కొరతను సృష్టిస్తున్న, బ్లాక్ దందాను అడ్డుకోవాలి.స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తుల నుండి అన్ని రకాల సహాయ సహకారాలు తీసుకుని ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలి. తెలంగాణాలో కనీసం వారం పదిరోజులైనా పూర్తిస్థాయి లాక్డౌన్ విధించాలి. రాష్ట్రంలో ఆరోగ్య అత్యవసర పరిస్థితి విధించి, ప్రజల యొక్క ప్రాణాలను కాపాడాలని,



కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా తమరికి విన్నపం చేయుచున్నాను.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు విత్తనాలు పంపిణీ చేయాలి

### ప్రాథమిక సహకార సంఘం సీఈఓ పై చర్యలు తీసుకోవాలి మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి

వికారాబాద్, మే 11, ప్రజాపాలన ప్రతినిధి:వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ మండల వ్యవసాయ శాఖ కార్యాలయ అనుమతి లేకుండానే సబ్సిడీ తో వచ్చే పచ్చిరొట్ట విత్తనాలను అక్రమంగా విక్రయం జరుపుతున్నారని ఓ రైతు వ్యవసాయ శాఖ అధికారులకు ఇచ్చిన ఫిర్యాదు పట్ల మండల వ్యవసాయ అధికారి శ్వేతా కుమారి స్పందించి సహకార సంఘ కేంద్రాన్ని మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...అమ్మకం జరిగిన మాట వాస్తవమే అని, 6ఏ యాక్ట్ ప్రకారం సీఈఓ పై చర్యలకు ఉన్నతాధికారులకు నివేదికను పంపినట్లు తెలిపారు.అదే విధంగా పీఏసిఎస్ సీఈఓ లైసెన్స్ ను రద్దు చేసే విధంగా ఉన్నతాధికారులను కోరినట్లు ఆమె తెలిపారు. ప్రాథమిక సహకార సంఘం సీఈఓ అక్రమంగా 154 బస్తాలను సబ్సిడీ విత్తన బ్యాగులను అమ్మినట్లు ఆమె తెలిపారు.మిగిలిన 19 బ్యాగులను కలెక్టర్ అనుమతితో రైతులకు అందిచడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## వికారాబాద్ జిల్లా, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు విత్తనాలు పంపిణీ చేయాలి

పరిగి, 11 మే ప్రజాపాలన ప్రతినిధి : ప్రాథమిక సహకార సంఘం సీఈఓ పై చర్యలు తీసుకోవాలి...మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి. వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ మండల వ్యవసాయ శాఖ కార్యాలయ అనుమతి లేకుండానే సబ్సిడీ తో వచ్చే పచ్చిరొట్ట విత్తనాలను అక్రమంగా విక్రయం జరుపుతున్నారని ఓ రైతు వ్యవసాయ శాఖ అధికారులకు ఇచ్చిన ఫిర్యాదు పట్ల మండల వ్యవసాయ అధికారి శ్వేతా కుమారి స్పందించి సహకార సంఘ కేంద్రాన్ని మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...అమ్మకం జరిగిన మాట వాస్తవమే అని, 6ఏ యాక్ట్ ప్రకారం సీఈఓ పై చర్యలకు ఉన్నతాధికారులకు నివేదికను పంపినట్లు తెలిపారు.అదే విధంగా పీఏసిఎస్ సీఈఓ లైసెన్స్ ను రద్దు చేసే విధంగా ఉన్నతాధికారులను కోరినట్లు ఆమె తెలిపారు. ప్రాథమిక సహకార సంఘం సీఈఓ అక్రమంగా 154 బస్తాలను సబ్సిడీ విత్తన బ్యాగులను అమ్మినట్లు ఆమె తెలిపారు.మిగిలిన 19 బ్యాగులను కలెక్టర్ అనుమతితో రైతులకు అందిచడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## నిబంధనలకు విరుదంగా నిర్మాణం చేపడితే కఠిన చర్యలు తప్పవు:ఇంద్రేశం ఇంచార్జి సర్పంచ్ బండి హరిశంకర్



పటాన్ చెరు,మే 11, ప్రజాపాలన ప్రతినిధి: ప్రభుత్వ నిబంధనల ప్రకారం భవన నిర్మాణాలు చేపట్టాలని ఇంద్రేశం ఇంచార్జి సర్పంచ్ బండి హరిశంకర్ అన్నారు. మంగళవారం పటాన్ చెరు మండల పరిధిలోని ఇంద్రేశం గ్రామ పంచాయతీ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి సుభాష్ తో కలిసి ఆయన బిల్డర్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ పర్మిషన్ ప్రకారం జి ప్లస్ టు భవన నిర్మాణాలు చేపట్టాలని, జి ప్లస్ టు కంటే ఎక్కువ ఫ్లోర్ లు చేపడితే ఖచ్చితంగా హెచ్ఎండీఏ అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేపట్టాలని పేర్కొన్నారు. అనుమతి లేని అక్రమ నిర్మాణాలు చేపట్టిన భావనలను నోటీసులిచ్చి కూల్చివేస్తామని ఆయన తెలిపారు. కూల్చివేసిన నిర్మాణాలు తిరిగి నిర్మాణాలుచేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జి ప్లస్ టు వరకు ఉన్న నిర్మాణాలను చేపడతామని బిల్డర్లు అడగగా, జిల్లా అధికారులకు అడిగి రెండు రోజుల్లో చెబుతామని వారు తెలిపారు.

## వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



జగిత్యాల, మే 11 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల మండలం తిప్పన్నపేట గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి సందర్శించారు. గత వారం రోజులుగా వరిధాన్యం కొనుగోలు ఆగిపోవడంతో జిల్లా అధికారులు మరియు ఐకేపీ సిబ్బందితో మాట్లాడారు. లారీలు రాకపోవడంతో రైస్ మిల్లుల యాజమాన్యంతో మాట్లాడుతూ రానున్న రోజుల్లో అకాల వర్షాలను దృష్టిలో పెట్టుకుని రైతులకు ఇబ్బంది కలుగకుండ వరిదాన్యం కొనుగోలు చేయాలని జీవన్ రెడ్డి మిల్లుల యాజమాన్యానికి సూచించారు.

## వికారాబాద్ జిల్లా, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు విత్తనాలు పంపిణీ చేయాలి

### ప్రాథమిక సహకార సంఘం సీఈఓ పై చర్యలు తీసుకోవాలి...

### మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి

పరిగి, 11 మే ప్రజాపాలన ప్రతినిధి : వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ మండల వ్యవసాయ శాఖ కార్యాలయ అనుమతి లేకుండానే సబ్సిడీ తో వచ్చే పచ్చిరొట్ట విత్తనాలను అక్రమంగా విక్రయం జరుపుతున్నారని ఓ రైతు వ్యవసాయ శాఖ అధికారులకు ఇచ్చిన ఫిర్యాదు పట్ల మండల వ్యవసాయ అధికారి శ్వేతా కుమారి స్పందించి సహకార సంఘ కేంద్రాన్ని మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...అమ్మకం జరిగిన మాట వాస్తవమే అని, 6ఏ యాక్ట్ ప్రకారం సీఈఓ పై చర్యలకు ఉన్నతాధికారులకు నివేదికను పంపినట్లు తెలిపారు.అదే విధంగా పీఏసిఎస్ సీఈఓ లైసెన్స్ ను రద్దు చేసే విధంగా ఉన్నతాధికారులను కోరినట్లు ఆమె తెలిపారు. ప్రాథమిక సహకార సంఘం సీఈఓ అక్రమంగా 154 బస్తాలను సబ్సిడీ విత్తన బ్యాగులను అమ్మినట్లు ఆమె తెలిపారు.మిగిలిన 19 బ్యాగులను కలెక్టర్ అనుమతితో రైతులకు అందిచడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## గ్రామ పంచాయితీలు కేంద్రం గా కరోనా పరిక్షలు నిర్వహించాలి

### సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు జాడి గంగాధర్



జన్నారం, మే 11, ప్రజాపాలన ప్రతినిధి:గ్రామ పంచాయితీలను సబ్ సెంటర్ లుగా ఏర్పాటు చేసి కరోనా పరిక్షలు నిర్వహించాలని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు జాడి గంగాధర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. రోజు రోజుకు కరోనా వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రథామిక ఆరోగ్య కేంద్రాలవద్ద కోవిడ్ పరోక్ష కేంద్రాలలో రద్దీ పెరగడమే కాకుండా రోగాలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జన్నారం మండలం (ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలకు) నాలుగు జిల్లాలకు మద్య లో ఉన్నందున ఈ ప్రాంత ప్రజలకు అనుకూల మైనదిగా బావించి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని కోరారు. జన్నారం మండలంలో ఒకేఒక్క ప్రథామిక వైద్య కేంద్ర ఉందని దీంతో రోగులకు సరైన వైద్య సేవలు పొందలేక పోతున్నారని అన్నారు. అదేవిధంగా మంచిర్యాల జిల్లా లోనే కరోన కేసులు ఎక్కువ జన్నారం మండలం లోని సమోది అవుతున్నాయని ఈ నేపథ్యంలో వందలాది రోగాలు ఆసుపత్రికి వస్తే 25 మంది కి మాత్రమే టెస్టులు చేస్తున్నారని పేర్కొన్నారు. కనీసం 100 మందికి టెస్టులు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సర్పంచులు జక్కు బుమేశ్, శిరీష గోపాల్ రెడ్డి, లావణ్య రాజన్నా , మాలవత్ లావణ్య, ప్రేమసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపాటి గొడవలో తనయుని చంపేసిన తండ్రి



గుమ్మడిదల, మే 11, ప్రజాపాలన ప్రతినిధి: గుమ్మడిదల మండలం కొత్తపల్లి గ్రామంలోని కూలీ డబ్బుల విషయంలో తండ్రి కొడుకులకు చిన్నపాటి గొడవ జరిగి క్షణికావేశంతో కొడుకును కట్ట తో తలపై కొట్టడంతో మృతి చెందిన కుమారుడు,గుమ్మడిదల ఎస్ఐ విజయ్ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లి గ్రామానికి చెందిన గడ్డమీద సాయి కుమార్ వయస్సు 23 కూలీ డబ్బుల విషయంలో తండ్రి గడ్డమీద శ్రీనివాస్ గౌడ్ వయసు 45 గొడవ పడ్డాడు 10 మే 2021 తెల్లవారుజామున సుమారు నాలుగు గంటల ప్రాంతంలో తన తండ్రి కట్టెతో తలపై కాళ్ళపై కొట్టి చంపిన నాడని గ్రామ వీఆర్ఏ మన్నే రాజేశ్వర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఆక్సిజన్ సమకూర్చిన డిసిపి



మంచిర్యల జిల్లా ప్రతినిధి, మే12, ప్రజాపాలన :జిల్లాలో కరోనా బారిన పడి శ్వాసకోసం ఇబ్బందులు పడుతున్నా కరోనా రోగులకు మంగళవారం ప్రాణవాయువు అందించారు మంచిర్యాల డిసిపి ఉదయ్ కుమార్ రెడ్డి. కరోనా కష్టకాలంలో రామగుండం కమిషనరేట్ పోలీసులు గత సంవత్సర కాలంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి కరోనా రోగులను ఆదుకోవడంలో ముందు వరుస లో ఉన్నారు. కరోనా రెండవ వేవ్ లో ఆక్సిజన్ అందక చాలా మంది రోగులు మృతి చెందుతున్నారు. ఈ నేపథ్యంలో మంచిర్యాల జిల్లాలో కరోనా బారిన పడిన బాధితుల కు చికిత్స అందిస్తున్న ఆస్పత్రులలో ఆకస్మికంగా ఆక్సిజన్ సిలిండర్ ల కొరత రావడంతో కొత్తగా కరోనా వైరస్ చికిత్స నిమిత్తం వచ్చే వారిని ఆక్సిజన్ కొరత ఉందని అడ్మిట్ చేసుకోకుండా వెనక్కి పంపిస్తున్నారు. ఈ నేపథ్యంలో కరోన బాదితులకు చికిత్స అందిస్తున్న డాక్టర్ బాలాజి ద్వారా విషయం తెలుసుకున్న డిసిపి ఆక్సిజన్ సిలెండర్ లపై దృష్టి సారించారు. ఈ విషయం పై రామగుండం పోలీసు కమీషనర్ వి. సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా లోని ముస్త్యాల గ్రామంలో ఉన్నటువంటి ఆక్సిజన్ ప్లాంట్ కు సంబంధించిన అధికారులతో మాట్లాడి వెంటనే 20 ఆక్సిజన్ సిలిండర్ లను శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ ని ఎస్కార్ట్ గా ఏర్పాటు చేసి మంచిర్యాల జిల్లాలోని సంబంధిత హాస్పిటల్ లకి తరలించారు. ఐతె 150 ఆక్సిజన్ సిలెండర్ లు అవసరము ఉండగ 20 సమకూర్చాడం జరిగిందని మిగతా సిలెండర్ కోసం కృషి చేయనున్నాట్టు డిసిపి తెలిపారు. అదేవిధంగా రోగుల బంధువుల కూడా పోలీసులు చూపిన చొరవకు కృతజ్ఞతలు తెలిపారు.

## విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ) సంఘం ఆధ్వర్యంలో సంతాపం

### వీరబ్రహ్మేంద్రస్వామి 7వ తరం వారసుడికి సంతాపం



ఆసిఫాబాద్ జిల్లా మే 11(ప్రజాపాలన ప్రతినిధి ):శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 7వ తరం వారసులు వసంత వెంకటేశ్వర స్వామి ఇటీవల మరణించడంతో మంగళవారం జిల్లా కేంద్రంలో ఆసిఫాబాద్ పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి, ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠాధిపతిగా, ఎన్నో కాలజ్ఞాన పతుల, తత్వార్థముల గుట్టు విప్పి పరిశోధకులకు కల్పవృక్షమై నిలిచిన నిగూడార్థ నిఘంటుడని కొనియాడారు. సుదీర్ఘ కాలం పాటు మఠం యొక్క బాధ్యతలను తీసుకొని స్వామివారి ప్రచారాన్ని విశ్వవ్యాప్తం చేయడాన్ని తన వంతు కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు తూమోజు సురేష్ చారి, శ్రీమంతుల వేణుగోపాల్ చారి, బట్టు పెల్లి అశోక్ చారి, మండల అధ్యక్షుడు రాధాకృష్ణ చారి, శ్రీరామోజు సింహాద్రి చారి,గుండా సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా జ్వర సర్వే ను ప్రారంభించిన మున్సిపల్ కౌన్సిలర్



బెల్లంపల్లి మే 12 ప్రజా పాలన ప్రతినిధి:రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రప్రజల ఆరోగ్య శ్రేయస్సు కొరకు ముందు జాగ్రత్తగా చేపట్టిన ఇంటింటా జ్వర సర్వే కార్యక్రమాన్ని బెల్లంపెల్లి మునిసిపాలిటీలోని 12వ వార్డు లో కౌన్సిలర్ నెల్లి శ్రీలత రమేష్ ప్రారంభించారు.సోమవారం నాడు జ్వర సర్వేను ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదేశానుసారం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని వార్డు ప్రజలు సిబ్బందికి సహకరించి ఈ కార్యక్రమంలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. జబ్బులు వచ్చినాక ఇబ్బందులు పడి వైద్యం పొందే దానికంటే రాకముందే ముందు జాగ్రత్తగా పరీక్షలు చేయించుకొని వైద్యం పొందుతే అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు నెల్లిరమేష్, ఏ ఎన్ ఎం విమల,ఆశ వర్కర్స్,మాధవి,సునీత,అంగన్వాడీ టీచర్ కళావతి, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు ఆదేశాలు అమలు చేయని వారిపై చర్యలు తీసుకోవాలి



బెల్లంపల్లి మే 12 ప్రజా పాలన ప్రతినిధి:బెల్లంపల్లి మండలంలోని కన్నాల శివారు బూద కలాన్ శివార్లలోని 994 ఎకరాల ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా ఆక్రమించుకున్న భూ కబ్జాదారులు పై చర్యలు తీసుకోవాల్సిందిగా ఉన్నత న్యాయస్థానం ఆదేశించిన సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం పై అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బెల్లంపల్లి అఖిలపక్ష నాయకులు ఆర్ డి ఓ కి సమర్పించిన విజ్ఞాపన పత్రం లో పేర్కొన్నారు.బుధవారం బెల్లంపల్లి ఆర్ డి ఓ శ్యామలాదేవి కి విజ్ఞాపన పత్రాన్ని అందించారు.అనంతరం వారు మాట్లాడుతూ బెల్లంపల్లి మండలంలోని కన్నాల శివారు మరియు బుధకలాన్ శివారు 944.64 ఎకరాలలో ఉన్న ప్రభుత్వ భూములు కాపాడాలని వేసిన పిటిషన్ కు ఉన్నత న్యాయస్థానం ప్రభుత్వ భూముల్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారుల దేనని సూచించినా ఇంతవరకు కబ్జాదారుల పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, వారి వద్ద నుండి భూములను స్వాధీనం చేసుకోలేదని ఇప్పటికైనా ప్రభుత్వ భూముల్ని కబ్జాదారుల చేతుల్లో నుండి స్వాధీనపరచుకొని వారిపై చర్యలు తీసుకోవాలని కోర్టు తీర్పును అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అలాగే కబ్జాకు గురైన భూముల వివరాలను తెలియజేస్తూ 26 వార్డ్ పెంథా కోస్తూ చర్చి వద్ద దాదాపు 8 ఎకరాల ప్రభుత్వ భూమిని, పాలిటెక్నిక్ కాలేజీ మున్సిపల్ డంపింగ్ యార్డ్ వద్ద దాదాపు 20 ఎకరాల ప్రభుత్వ భూమిని, బెల్లంపల్లి మార్కెట్ కమిటీ వెనుకాల15 ఎకరాల ప్రభుత్వ భూమిని, కన్నాల వాటర్ ఫిల్టర్ బెడ్ ప్రాంతంలో కల ప్రభుత్వ భూమి,1 వార్డ్ పరిధి లో 2ఎకరాల ప్రభుత్వ భూమిని, 3 వార్డ్ పరిధిలో 3 ఎకరాల ప్రభుత్వ భూమిని 17 వార్డ్ మరియు 18 వార్డ్ మరియు 3 వార్డ్ పరిధి లో రజకుల 3 ఎకరాల భూమి మరియు 17,3,18, వార్డుల పరిధిలో దాదాపు 15 ఎకరాల ప్రభుత్వ భూమి, బెల్లంపల్లి బస్తి పోచమ్మ గుడి పక్కన 5 ఎకరాల భూమిని, గతం లో బెల్లంపల్లి అర్బన్ ప్రజలకు మరియు బుధ కలాన్ ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ళకొరకు ఇచ్చిన ప్రదేశం లో మిగిలిన ప్రభుత్వ భూమి శివాలయం సాయి బాబా దేవాలయం సింగరేణి గెస్ట్ హౌస్ పక్కన కల ప్రభుత్వ భూమి, వార్డ్ నంబర్ 4 పరిధి లో కల ప్రభుత్వ భూమిని, పోలీస్ స్టేషన్ 3 మరియు సి ఐ కార్యాలయం ముందు కల ప్రభుత్వ భూమిని, బెల్లంపల్లి మార్కెట్ (బజార్ ) ఏరియాను అనుకోని ఉన్న ప్రభుత్వ భూమిని, సింగరేణి ఏరియా హాస్పిటల్ (కోవిద్ హాస్పిటల్) ముందు కల ప్రభుత్వ భూమిని, బాలాజీ ధియేటర్ పక్కన వెనుక ముందుకల ప్రభుత్వ భూమిని రాంనగర్ బస్థిలోని, క్రొత్త ఏ సి పి ఆఫీస్ కి రైల్వే ట్రాక్ కి మధ్యలో గల ప్రభుత్వ భూములను ఆక్రమణలకు జరుగుతున్నయని. ఇంకా చాలా భూములు కబ్జాకు గురవుతున్నా యని, ప్రభుత్వ భూముల రక్షణ కొరకు పరిశీలన జరిపి ప్రభుత్వ బోర్డుల ఏర్పాటు చేసి 8213 /2021 అనుసరించి ప్రభుత్వ భూములను కాపాడాలని వారు అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలోగుండా చంద్ర మాణిక్యం జెఏసిప్రధాన కార్యదర్శి, గెల్లీ జయరాం యాదవ్ జె ఎ సి ఫ్రెంట్ అండ్ మీడియా ప్రచార కార్యదర్శి,కాశీ సతీష్ కుమార్ జెఎసి ఉపాధ్యక్షులు, అమానుల్లాఖాన్ జెఎసి ఉపాధ్యక్షులు,బత్తుల మధు జెఏసి ఉపాధ్యక్షులు,గోగర్ల శంకర్ జెఏసి ఉపాధ్యక్షులు,మహమ్మద్ గౌస్ జెఏసి ఉపాధ్యక్షులు,ఆడెపు మహేష్ జెఎసి కార్యదర్శి. తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆస్పత్రులలో ఉచిత వైద్యం అందించాలి

### ప్రతి కుటుంబానికి రూ10 వేలు వారి అకౌంట్లో వేయాలి

### కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్



ఆసిఫాబాద్ జిల్లా మే11(ప్రజాపాలన ప్రతినిధి) : ప్రైవేట్ ఆస్పత్రులలో కూడా ప్రజలకు ఉచితంగా వైద్యం అందించేలా తగు చర్యలు తీసుకోవాలని మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దినకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు కరోనా కేసులు జరుగుతుండడంతో లాక్ డౌన్ విధించడం హర్షించదగిన విషయమే అన్నారు. కానీ లాక్‌డౌన్ సమయంలో ప్రజలు ఆకలితో అలమటించి చనిపోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. గత సంవత్సరం లాక్ డౌన్ సమయములో ఎంతోమంది ఆకలితో విగత జీవులుగా మారారని, నేడు ప్రకటించిన లాక్ డౌన్ లో అలాంటి దుర్ఘటనలు ఎదురవకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి కుటుంబానికి రూ10 అకౌంట్లో జమ చేసి ప్రజలను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు, ప్రభుత్వ, ప్రైవేట, స్కూల్ కాలేజీలను, ఐసోలేషన్ కేంద్రాలుగా ఏర్పాటుచేసి ఉచిత వైద్యం, భోజన వసతులు కల్పించాలని సూచించారు. కరోనా టెస్టులు, వ్యాక్సినేషన్ ఉచితంగా వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లూరి లోకేష్, గోడిసెల కార్తీక్, తదితరులు ఉన్నారు.

# ఈటల అష్టదిగ్భంధనం...

కరీంనగర్, మే 11, :మాజీ మంత్రి ఈటెల ఎవ్వారం బయటికి వచ్చాక. ఆయనకి వేల కోట్లు లక్షల కోట్లు లేవు. ఉండక పోవచ్చు అనే విషయం అర్దం అవుతోంది. అఫ్ కోర్స్.. కోళ్ల ఫారమ్స్ బిజినెస్ లు పెద్దవే కావచ్చు. కానీ.. మరీ వేల కోట్లు అప్పనంగా వెనకేసి ఉండక పోవచ్చు. కాకపోతే.. ఆర్థికంగా ఒక మినిస్టర్ గా బలంగానే ఉండొచ్చు అనే క్లారిటీ కనిపిస్తోంది. కానీ.. మరి ఈటెల రాజేందర్ పార్టీ పెడతారు అనే టాక్ వస్తోంది. మరి సీఎం కేసీఆర్ ఊరుకుంటారా చెప్పండి. ఆయన గిల్లితే గిల్లించుకోవాలి అనే టైప్ అనే విషయం అందరికీ తెలిసిందే కదా. నేను గిల్లించుకునే టైప్ కాదు కాబట్టే.. రెబల్ మారిపోయా అంటున్నారు ఈటెల రాజేందర్. పదవుల కోసం తలొగ్గే మనిషినైతే.. ఇంత దాకా ఎందుకు వస్తుంది. నాకు ఆత్మాభిమానం ఎక్కువ అంటున్నారు. ఇదంతా ఓకే. పార్టీ పెట్టాలి అంటే ఊరికే ఉండా ఎవ్వారం. పవన్ కల్యాణ్ పరిస్థితి ఏమైందో తెలుసు కదా. డబ్బుల్లేవు.. డబ్బుల్లేవు అంటుంటారు. ఇటు షర్మిల పార్టీ పెడుతున్నారు అంటే.. డబ్బుల గురించి ఎవ్వరూ ఆలోచించరు. ఎందుకంటే ఆమె జగన్ చెల్లి కావడంతో.. ఆర్థికంగా వారి రేంజ్ ఏంటో అందరికీ తెలిసిందే. అయితే.. కొండా విశ్వేశ్వర రెడ్డి, రేవంత్ రెడ్డి, హరీశ్ రావులు ఫుల్ సపోర్ట్ ఇచ్చి.. మేము మీ వెనకాలే ఉంటాం అంటే.. ఆ ఎవ్వారం వేరే ఉంటుంది. కానీ... హరీశ్ వస్తారా లేరా అనేది క్లారిటీ లేదు. మరి రేవంత్ రెడ్డి అధ్యక్షుడుగా ఉండాలి, సీఎం క్యాండిడేట్ అయ్యి ఉండాలి. ఈటెల పార్టీ పెడితే.. ఈయనే మెయిన్ గా ఉంటే.. రేవంత్ వెనకాల నుంచోడానికి రెడీనా కాదా అన్నది క్లారిటీ లేదు. సో.. రేవంత్ సపోర్ట్ ఎంతగనం దొరుకుతుంది అన్నది ఇంట్రస్టింగ్ పాయింటే.ఇది ఇలా ఉంటే.. ఈ గ్యాప్ లోనే ఈటెలను వీక్ చేయాలి అనే ప్లాన్ లో ఉన్నారట సీఎం కేసీఆర్. ఆల్రెడీ.. ఈటెల నియోజక వర్గం అయిన హుజూరాబాద్ ఇంచార్జ్ గా వేరే వారికి బాధ్యతలు అప్పజెప్పారట కూడా. ఇక పోతే.. ఈటెలకి సపోర్ట్ చేసే అధికారుల్ని ట్రాన్స్ ఫర్లు కూడా చేశారట. ఇక టీఆర్ఎస్ స్థానిక లీడర్లని కూడా కంట్రోల్ చేశారట. తొలి రోజు వెనకాల నడిచిన వారిలో సగం మందిని వెనక నుంచి వెనక్కే లాగేశారట. ఇప్పుడు ఈటెలతో పాటు.. ఆయనకి క్లోజ్ గా ఉండే అనుచర వర్గం మాత్రమే సపోర్టింగ్ గా ఉందంట. ఈ టైంలో.. ఈటెల ఏం చేయబోతున్నారు అన్నది ఇంట్రస్టింగ్ గా మారింది. ఒంటరి పోరాటం తప్పదేమో అంటున్నారు.

# లాక్‌డౌన్ కొనసాగింపుపై సస్పెన్స్..

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిరోజూ మంత్రులు కరోనాపై సమీక్ష చేయాలని ఈ సందర్భంగా కేసీఆర్ ఆదేశించారు. రెమ్‌డెసివిర్ ఉత్పత్తిదారులతో సీఎం కేసీఆర్ ఫోన్‌లో మాట్లాడారు. రాష్ట్రానికి తగినన్ని మందులను సరఫరా చేయాలని కోరారు. మంత్రి కేటీఆర్ అధ్యక్షతన టాస్క్‌ఫోర్స్ నియామకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రతి రోజు మందులు, వ్యాక్సిన్లను వేగవంతంగా సమకూర్చి సరఫరా చేయడం కోసం ఈ టాస్క్‌ఫోర్స్ పని చేయనుంది.

# షర్మిల నయా... ప్లాన్..!



హైదరాబాద్, మే 11, :రాజకీయాలు అంటే పక్కా లెక్కలే. అక్కడ ప్లసులను, మైనస్సులను జాగ్రత్తగా చూసుకుంటూ ముందుకు సాగడమే. అలాగే గుణింతాలు, భాగించడాలూ కూడా రావాలి. అన్న చాటు చెల్లెలిగా ఉంటూ రాజన్న తనయగా తెలంగాణా గడ్డ మీద సొంత పార్టీ ప్రారంభిస్తున్న వైఎస్ షర్మిల ఇపుడు ఈ రాజకీయ గణితాన్ని బాగా బట్టీ పడుతున్నారుట. రాజకీయాల్లో ఎపుడూ వన్ ప్లస్ వన్ రెండు కావచ్చు, కాకనూ పోవచ్చు, అలాగే 22 కూడా కావచ్చు ఇక జీరో కూడా అయినా ఆశ్చర్యం లేదు. అందువల్ల వైఎస్ షర్మిల తెలివిగానే మేథమెటిక్స్ లో పాలిట్రిక్స్ ని కలిపి చదువుతున్నారుట.వైఎస్ షర్మిల పార్టీ పెట్టిన సమయం సందర్భం చూస్తే యాధృచ్ఛికంగా జరిగిందా అనిపించకమానదు. తెలుగుదేశం పార్టీకి ఉన్న ఒకే ఒక్క ఎమ్మెల్యే వెళ్ళి టీయారెస్ లో కలసిపోవడం ఆ పార్టీ శాసనసభా పక్షం విలీనం కావడంతో తెలంగాణాలో ఒక అంకం ముగిసింది. సరిగ్గా ఆ ప్రకటన వచ్చిన సమయంలోనే వైఎస్ షర్మిల ఖమ్మం గుమ్మంలో కొత్త పార్టీని ప్రకటించారు. దీంతో ఒక చరిత్ర సృష్టించిన పార్టీగా టీడీపీ తెలంగాణా రాజకీయ తెర మీద నుంచి అంతర్ధానం అయింది. అదే టైమ్ కి మరో కొత్త పార్టీ పుట్టింది అన్న చర్చ అయితే వచ్చింది.సాధారణంగా పార్టీలు పుడతాయి, గిడతాయి కానీ వాటిని నమ్ముకుని అభిమానం పెంచుకుని ఏళ్లకు ఏళ్ళుగా పనిచేసిన క్యాడర్ సంగతి ఏంటి అని ఎవరూ భూతద్ధంతో వెతకరు. పార్టీకి జీవగర్ర లాంటి కార్యకర్త గురించి ఎవరూ కనీసంగా ఆలోచన చేయరు. ఇపుడు తెలుగుదేశం పరిస్థితి అలాగే ఉంది. ఆ పార్టీకి తెలంగాణాలో అద్భుతమైన క్యాడర్ ఉంది. వారిలో చాలా మంది టీయారెస్ వైపు వెళ్లవచ్చు, కొందరు ఇతర పార్టీల వైపు చూడవచ్చు, కానీ కాంగ్రెస్ కి బద్ధ వ్యతిరేకంగా పుట్టిన టీడీపీలో మిగిలి ఉన్న వారు ఉంటారు. ఏ పార్టీలో చేరకుండా పార్టీయే ప్రాణం అని విశ్వసించేవారు కూడా ఉంటారు ఇపుడు వారంతా ప్రస్తుతం ఉన్న పార్టీలకు ఆల్టర్నేషన్ గా కొత్త పార్టీ వస్తే చేరేందుకు సిద్ధపడతారు అన్న చర్చ కూడా ఉంది. వైఎస్ షర్మిల కనుక ఆ దిశగా ఆలోచన చేస్తే కచ్చితంగా తెలుగుదేశానికి మిగిలిపోయి ఎటూ కాకుండా ఉన్న పసుపు తమ్ముళ్ళు ఆమె పార్టీకి పెట్టని కోటలే అవుతారు అంటున్నారు.ఇక తెలుగుదేశం పార్టీలో మిగిలిన వారు ఈ వైపుగా వస్తే కాంగ్రెస్ నానాటికీ దిగనారుతుంది అని భావించే వారు, ఆ పార్టీకి చరిష్మాటిక్ లీడర్ లేక అల్లాడుతున్న వారు కనుక వైఎస్ షర్మిల వైపు వస్తే తెలంగాణాలో టీయారెస్ కి ధీటుగా కొత్త పార్టీకి స్ట్రాంగ్ బేస్ ఏర్పడుతుంది అంటున్నారు. ముఖ్యంగా జంట నగరాల్లో ఈ రకమైన మిశ్రమ క్యాడర్ ఎక్కువగా ఉంది. పైగా వీరిలో సీమాంధ్రులే ఎక్కువ. అలాగే కొన్ని తెలంగాణా జిల్లాల్లో ఇదే రకమైన రాజకీయ సమీకరణలు ఉన్నాయి. వైఎస్ షర్మిల కనుక ఒడుపుగా వేటిని ఆకర్షిస్తే మాత్రం తెలంగాణాలో ఆమె రాజకీయ పయనం సజావుగా సాగేందుకు ఆస్కారం ఉంటుంది అన్నది ఒక విశ్లేషణ. మరి ఇదంతా జరగాలంటే వైఎస్ షర్మిల తన లీడర్ షిప్ క్వాలిటీస్ ని ముందు నిరూపించుకోవాలి.




ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 12, మే 2021

# కొవిడ్‌పై కార్యాచరణే లేదు!

తెలంగాణలో మరొకసారి కరోనా మహమ్మారి విజృంభిస్తోంది. గత మార్చి 15 తరువాత ఎన్నికలు, జాతరల కారణంగా, ఇరుగు పొరుగు ప్రాంతాల నుంచి రాష్ట్రానికి కొవిడ్‌తో వచ్చిన ప్రయాణికుల వలన క్రమంగా కరోనా సోకిన వారి సంఖ్య పెరిగింది. ఏప్రిల్ మొదట్లో నిర్వహించిన పరీక్షల్లో రోజుకు 1000 పాజిటివ్ కేసులు తేలితే ఆఖరు వారంలో ఆ సంఖ్య 8 నుంచి 9వేలకు చేరింది. కొవిడ్ ఇంతవరకు మనుషులకు తెలిసిన ఇతర వ్యాధుల వంటిది కాదు. సహస్రాబ్దాల మానవ చరిత్రలో అంటువ్యాధులు చాలా ప్రజ్వరిల్లాయి. అందులో స్పానిష్ ఫ్లూ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవలసి ఉంది. 1919లో వచ్చిన స్పానిష్ ఫ్లూ ప్రపంచాన్ని అతలాకుతలం చేసింది. అప్పటికి వైద్యం బాగా అభివృద్ధి చెందలేదు. వంద సంవత్సరాల తరువాత ఇప్పుడు వైద్య రంగంలో అధునాతన పరిజ్ఞానం ఇతోధికంగా పెంపొందింది. ప్రస్తుత పరిస్థితిలో కొవిడ్ వంటి అంటువ్యాధులను సమర్ధంగా ఎదుర్కోవడం సాధ్యం కాదా అన్నది ప్రశ్న. ఉన్న వనరులను సరిగ్గా సమాయత్తం చేసుకుని, ప్రజాస్వామిక దృక్పథంతో ఉపయోగించుకోగలిగితే ఈ మహమ్మారిని రూపుమాపగలం. అయితే అది ఏ మేరకు సాధ్యమవుతుంది? ఒక వేళ సమష్టి కృషి ముందుకు సాగకపోతే అందుకు అవరోధాలేమిటి అన్నది తేలాలి. లాక్‌డౌన్ ఎత్తివేసిన తరువాత కరోనా మరోసారి విజృంభిస్తుందని భారతదేశాన్ని ప్రపంచ ఆరోగ్యసంస్థ ముందే హెచ్చరించింది. పూర్తిగా రాజకీయ ప్రయోజనాల పైన దృష్టి పెట్టిన పాలకులు ఆ సూచనలను బేఖాతరు చేశారు. జాగ్రత్త పడి ఉంటే ప్రస్తుత సంక్షోభం తలెత్తేది కాదు. పర్యవసానంగా, పరిమితంగా ఉన్న వైద్య సౌకర్యాల మీద విపరీతమైన భారం పడింది. కరోనాను ఎదుర్కొనడానికి ప్రపంచ ఆరోగ్యసంస్థ త్రిముఖ వ్యూహాన్ని సూచించింది. అందులో భాగంగా మొట్టమొదట కరోనా వ్యాప్తిని నివారించాలి. ఇందుకు తగిన కార్యాచరణను ప్రకటించాలి. కరోనా సోకిన వారిని పరీక్షలు చేసి గుర్తించి వారి నుంచి ఇతరులకు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలి. కొవిడ్ వ్యాధి ఉన్న వారికి సరైన వైద్యం అందించాలి. ప్రత్యేకించి బలహీన వర్గాలకు కావలసిన వైద్యం అందించాలి. ఇవికాక కరోనా కారణంగా తలెత్తే సామాజిక ఆర్థిక సమస్యల నుంచి ప్రజలను ఆదుకోవాలి. కరోనాను నిర్మూలించగల పాలనాదక్షతను ప్రదర్శించ వలసిన సమయంలో పాలకులు కరోనాపై విజయాన్ని సాధించామన్న ధీమాతో కరోనా నివారణ చర్యల అమలు విషయంలో అలసత్వం ప్రదర్శించారు. ఇటు ప్రజలు కూడా జాగ్రత్తలు పాటించడం మరచి పోయారు. ఇప్పటికైనా జాగ్రత్తలు కచ్చితంగా పాటించకపోతే కరోనా మరింతగా ప్రబలి ఆర్థికవ్యవస్థను నాశనం చేస్తుందని గుర్తించాలి. ఈ విషయాన్ని రిజర్వ్ బ్యాంక్ కూడా ఇటీవల తన నివేదికలో వివరించింది. ఇక్కడ ఒక విషయాన్ని ప్రస్తావించాలి. కరోనా వంటి మహమ్మారుల నియంత్రణకు భారతదేశంలో రెండు చట్టాలు అందుబాటులో ఉన్నాయి. అందులో ఒకటి బ్రిటిష్ పాలకులు తెచ్చిన 'అంటువ్యాధుల నివారణ చట్టం'. ఈ చట్టం ప్రకారం అంటువ్యాధుల నివారణకు ప్రభుత్వం కావలసిన చర్యలు తీసుకోవలసిందిగా ఎవరినైనా ఆదేశించవచ్చు. ప్రభుత్వానికి ఈ శాసనం నిరంకుశ అధికారాలను ఇస్తున్నది. మన రాజ్యాంగం ప్రభుత్వానికి ఇటువంటి అధికారాలను ఆమోదించదు. 2005 సంవత్సరం వరకు, మన సమున్నత రాజ్యాంగ విలువలకు అనుగుణంగా ప్రకృతి విపత్తులను ఎదుర్కొనడానికి ఎటువంటి చట్టం లేదు. ఆ ఏడాది పార్లమెంటు 'ప్రకృతి విపత్తుల నిర్వహణ చట్టాన్ని' ఆమోదించింది. ఈ చట్టంలోని సెక్షన్ 2(%ఎ%) ప్రకారం ప్రకృతి వైపరీత్యాల వల్ల గానీ, మానవ చర్యలు, నిర్లక్ష్యం మూలంగా గానీ కోలుకోలేని రీతిలో ప్రాణనష్టం, ఆస్తి వినాశనం, పర్యావరణ విధ్వంసం వంటి దుర్ఘటనలు సంభవించడాన్ని విపత్తు అంటారు. కోర్టులు ఈ నిర్వచనం ప్రకారం కొవిడ్-19ని విపత్తు గానే చూస్తున్నాయి. చట్టం ప్రకారం విపత్తు నుంచి ప్రజలను రక్షించడానికి కావలసిన చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉన్నది. జాతీయ స్థాయిలో ప్రధాన మంత్రి నేతృత్వంలో 'జాతీయ విపత్తు అథారిటీ'ని ఏర్పాటు చేసి దాని ఆధ్వర్యంలో విపత్తుల నివారణకు ప్రణాళిక తయారుచేసి అమలు చేయాలి. రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి చైర్‌పర్సన్‌గా విపత్తు అథారిటీ ఏర్పాటు చేసుకోవడానికి చట్టం అవకాశం కల్పించింది. ఈ కమిటీ రాష్ట్రస్థాయిలో విపత్తును అధిగమించడానికి కావలసిన ప్రణాళికను సిద్ధం చేస్తుంది. వాస్తవమేమిటంటే కరోనా కట్టడి కోసం ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే చర్చ విపత్తు అథారిటీలో జరుగనే లేదు. కరోనా నియంత్రణకు ఉన్నత న్యాయస్థానాలు తరచుగా ఇస్తున్న ఆదేశాలు మాత్రమే అమలవుతున్నాయి తప్ప ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు కొవిడ్ నిర్మూలనకు ఎలాంటి కార్యాచరణ జరగనే లేదు. కరోనా వ్యాప్తిని అరికట్టాలంటే కొవిడ్ వ్యాధి లక్షణాలు ఉన్న వారందరికీ సకాలంలో పరీక్షలు జరపాలి. పరీక్షలు నిర్వహించకుండా వదిలేస్తే కరోనా ఇంకా వ్యాప్తి చెందే ప్రమాదం ఉంది. అందువల్ల రాష్ట్ర హైకోర్టు కరోనా పరీక్షల సంఖ్యను కూడా ఎంత వీలయితే అంత పెంచమని ఆదేశించింది. ఈ విషయంలో ఆర్థిక వనరుల లేమిని సాకుగా చూపి తప్పుకోవడానికి వీలులేదు. అయితే గత పక్షం రోజులుగా పరీక్షలు సగానికి తగ్గిపోయాయి. కిట్స్ లేవన్న కారణంగా చాలా కేంద్రాలలో పరీక్షకు వచ్చిన వారిని వెనుకకు పంపిస్తున్నారు. వాస్తవాలను దాచకుండా పరీక్షా ఫలితాలను వెల్లడించాలి. అప్పుడే కొవిడ్ నిర్మూలనకు వాస్తవిక ప్రణాళికను ప్రభుత్వం రూపొందించగలుగుతుంది. సమాజం తన కర్తవ్యాలను గుర్తించి వాటిని ఆచరించగలుగుతుంది. పరీక్షలలో పాజిటివ్ అని తేలితే ఆసుపత్రిలో చేరడం ఇప్పుడు కష్టంగా మారింది. కొందరికి పరీక్షల కోసం తిరిగి రిపోర్టు వచ్చేసరికి రోగం ముదిరిపోయి ఆసుపత్రిలో చేరవలసిన అవసరం ఏర్పడుతోంది. మన రాష్ట్రంలో అవసరమైన మేరకు వైద్యసదుపాయాలు కూడా లేవు. అవి కూడా హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టణాలలో కేంద్రీకృతమై ఉన్నాయి. లోతట్టు ఆదివాసి గూడేలు, తండాల, మారుమూల గ్రామాల ప్రజలు ఈ సౌకర్యాలను పొందడం కష్టమే. ఉదాహరణకు మొత్తం ఆసిఫాబాద్ జిల్లాకు గాను, ఒక్క ఆసిఫాబాదు మున్సిపాలిటీ పరిధిలో తప్ప బయట ఎక్కడా కొవిడ్ చికిత్సకు వసతి లేదు. ఆదిలాబాద్ జిల్లాలో ఆదిలాబాద్, ఉట్నూర్‌లలో మాత్రమే చికిత్సా సౌకర్యాలున్నాయి. జగిత్యాల జిల్లాలో జిల్లా కేంద్రంలో మాత్రమే వైద్యం లభిస్తుంది. చాలా జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉంది. అందువల్ల రోగులు విధిలేక ప్రైవేటు ఆసుపత్రుల్లో చేరి లక్షల రూపాయలు ఫీజులు చెల్లించుకుంటున్నారు. ముఖ్యంగా గ్రామాలలో, పేద వర్గాలలో ఆరోగ్య సమస్యలు మరింత తీవ్రంగా ఉన్నాయి. అందువల్ల అంటువ్యాధుల తాకిడి ఈ వర్గాల మీద చాలా తీవ్రంగా ఉంటోంది. వారికి సకాలంలో వైద్యం అందించలేకపోతే చాలా ఇబ్బందులు తలెత్తుతాయి. వీటిని పరిష్కరించగల పటిష్ఠమైన ప్రజారోగ్య వ్యవస్థ మన రాష్ట్రంలో అభివృద్ధి చెందలేదు. అన్ని రాష్ట్రాల కన్నా మన రాష్ట్రం వైద్యంపై తక్కువగా ఖర్చు చేస్తున్నది. 2015%--%-20 మధ్య కాలంలో రాష్ట్రాలు సగటున తమ బడ్జెట్‌లో 5.3 శాతం వైద్యం కోసం ఖర్చు చేస్తే మన రాష్ట్రం బడ్జెట్‌లో 4.4 శాతం మాత్రమే వైద్యానికి కేటాయించింది. కొవిడ్%--%-19 ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాదు. దానికి తోడు వైద్య సౌకర్యాలు చాలడం లేదు. సత్వరమే వైద్యం అందించలేకపోతే ప్రాణాలు పోతాయి. ఈ పరిస్థితుల్లో ప్రైవేటు రంగానిది పైచేయి అయింది. ప్రస్తుత కరోనా సంక్షోభాన్ని ఈ పరిస్థితుల నేపథ్యంలో చూడాలి. బాగా బలహీనమైన ప్రజారోగ్య వ్యవస్థ ఉన్నప్పుడు ప్రభుత్వం ప్రజల తరఫున జోక్యం చేసుకునే వెసులుబాటు ఉండదు. మరొక వైపు ప్రజలు ప్రధానంగా ప్రైవేటు ఆరోగ్య వ్యవస్థ మీద ఆధారపడి ఉన్నారు. కొవిడ్ సంక్షోభాన్ని ముందే అంచనా వేసి కరోనా కట్టడికి చర్యలు తీసుకున్నా సమస్య రాకపోవును. ఎకాఎకిన ముంచుకొని రావడంతో పరీక్షలకు కావలసిన ఏర్పాట్లు కొరవడ్డాయి. పాజిటివ్ అని తేలిన తరువాత ఏదైనా ఆసుపత్రికి వెళదామన్నా సౌకర్యాలు చాలడం లేదు. ఇది ప్రైవేటు ఆసుపత్రులకు అందివచ్చిన వరంగా మారింది. అడ్డగోలుగా బిల్లులు వేస్తున్నారు. అయినా కొందరి ప్రాణాలు పోతూనే ఉన్నాయి. మరొక వైపు బతికిన వాళ్ళు కుడా ఆర్థికంగా కుంగి పోతున్నారు. ప్రభుత్వం 'విపత్తుల నిర్వహణ చట్టం' ప్రకారం కానీ, 'అంటు వ్యాధుల నివారణ' చట్టం ప్రకారం కానీ చర్యలు తీసుకోవచ్చు. ప్రైవేట్ ఆసుపత్రులను అజమాయిషీలోకి తీసుకుని వైద్యవ్యవస్థను ప్రభుత్వమే నిర్వహించవచ్చు. చాలా రాష్ట్రాలు ఈ పనే చేస్తున్నాయి. కానీ మన ప్రభుత్వం అందుకు సిద్ధంగా లేదు. దీనికి కారణం లేకపోలేదు. అధికారంలో ఉన్న చాలామంది నాయకులకు ప్రైవేటు వైద్యవ్యవస్థతో వ్యాపార సంబంధాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కొవిడ్ నియంత్రణ సాధ్యం కాదు. అందుకే వరుసగా సంక్షోభాలు తలెత్తుతున్నాయి. ప్రైవేటు వైద్యసంస్థలు లాభాలు ఆర్జించుకుంటున్నాయి. ప్రజలు అన్ని విధాల నష్టపోతున్నారు. ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా కొవిడ్ అందరినీ ఒకే రకంగా ఇబ్బంది పెడుతున్నదని అనుకున్నాం. పేద ప్రజలే భారీమూల్యం చెల్లిస్తున్నారు. ఒకవైపు ఆప్తులు, ఆత్మీయులు పోయి, మరొకవైపు బతుకుదెరువు దెబ్బతిని, వైద్యం దొరకక, అప్పుల పాలై పేదల జీవితాలు అతలాకుతలం అయిపోతున్నాయి. దీనికి దీర్ఘకాలిక పరిష్కారం ప్రజారోగ్య వ్యవస్థను పటిష్ఠపరచడమే. ఈ లోగా కరోనా పరీక్షలను పెంచి చికిత్స అవసరమైన అందరికీ ప్రభుత్వమే ఉచితవైద్యం అందించాలి. ఇందుకు ప్రైవేటు ఆసుపత్రులను నియంత్రణలోకి తీసుకుని తీరాలి.

## వెలలేనిది నవ్వు

వదన వనమున నవ్వు
గుబాళించే పువ్వు
ప్రాణవాయువు రువ్వు
ఓ వెన్నెలమ్మ
మనిషి ఆయువు పెంచు
ప్రాణ వాయువు పంచు
నవ్వు వరమని యెంచు
ఓ వెన్నెలమ్మ
నవ్వునొసగును చెలిమి
అదే మనిషికి బలిమి
అమూల్యమైన కలిమి
ఓ వెన్నెలమ్మ
మందహాసము వెలుగు
మేలులెన్నో కలుగు
నవ్వు రక్షణ గొడుగు
ఓ వెన్నెలమ్మ
నవ్వు ఉండని ముఖము
విరిగిపోయిన నఖము
లేదు అందిన సుఖము
ఓ వెన్నెలమ్మ
ఖర్చు లేనిది నవ్వు
ఖరీదైనది నవ్వు
రోగములెల్ల దవ్వు
ఓ వెన్నెలమ్మ

# ఆక్సిజన్ అవస్థలు లేని మధ్యప్రదేశ్








మనదేశంలో మెడికల్ ఆక్సిజన్ కొరత అసలే లేదు. సమస్య అంతా ఆక్సిజన్ రవాణా విషయంలోనే ఏర్పడుతోంది. సరిపడా క్రయోజనిక్ ట్యాంకర్ల లభ్యం కావడం ఒక సమస్య అయితే ఆక్సిజన్ ప్లాంట్లు ఉన్న కొన్ని రాష్ట్రాలు ఇతర రాష్ట్రాలకు ఆక్సిజన్ సరఫరాను అనుమతించకపోవడం మరో సమస్య. ఇతర రాష్ట్రాలకు చెందిన ట్యాంకర్లను ఆపవద్దని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ముఖ్యమంత్రుల సమావేశంలో చెప్పారు. హోంమంత్రిత్వ శాఖ మార్గదర్శకసూత్రాలు కూడా విడుదల చేసింది. అంతేకాక ఆక్సిజన్ ట్యాంకర్ల రవాణా యుద్ధ ప్రాతిపదికన జరిగేందుకు భారతీయ రైల్వే, ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌ను కేంద్రం పెద్దఎత్తున ఉపయోగిస్తోంది. ఆక్సిజన్ రవాణాతో పాటు ఆక్సిజన్ నిర్వహణ సరిగా లేకపోవడం కూడా ఈ కొరతకు కారణమవుతోంది, కేవలం కొన్ని రాష్ట్రాలు మాత్రమే ఆక్సిజన్ నిర్వహణ సక్రమంగా చేయగలుగుతున్నాయి. మధ్యప్రదేశ్‌నే తీసుకోండి. ఢిల్లీతో పోలిస్తే అది చాలా పెద్ద రాష్ట్రం. ఆ రాష్ట్రంలో ఒక్క ఆక్సిజన్ ప్లాంట్ కూడా లేకపోయినప్పటికీ ఢిల్లీ కన్నా అతి తక్కువ ఆక్సిజన్‌తో అక్కడి ప్రభుత్వం తమ ప్రజల ప్రాణాలు కాపాడగలుగుతున్నది. ఇందుకు ప్రధాన కారణం మెడికల్ ఆక్సిజన్ లభ్యతను అది క్రమబద్ధీకరించడం. కేవలం ఆక్సిజన్ నిర్వహణకే మధ్యప్రదేశ్ ప్రభుత్వం నలుగురు ఉన్నతాధికారులతో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ బృందం ఆధ్వర్యంలో అన్ని జిల్లాలను అనుసంధానిస్తూ ఒక ఆక్సిజన్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఒక ఆక్సిజన్ ఎమర్జెన్సీ నంబర్‌ను రూపొందించి అన్ని జిల్లా, నోడల్ అధికారులకు అందజేశారు. ఈ కంట్రోల్ రూమ్‌లో రాత్రింబగళ్లు ఫోన్‌కాల్స్‌ను రిసీవ్ చేసుకునేందుకు అధికారులను నియమించారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నిరంతరం ఈ కంట్రోల్ రూమ్‌లో పర్యవేక్షణ చేస్తూ ఎటువంటి ఎమర్జెన్సీ పరిస్థితినైనా ఎదుర్కొంటారు. ఈ టీమ్ సమర్థంగా ఆక్సిజన్ నిర్వహణ చేయడం వల్ల ఢిల్లీ కన్నా తక్కువ ఆక్సిజన్‌తోనే మధ్యప్రదేశ్ గట్టెక్కగలుగుతోంది, ఉదాహరణకు ఒక ఆక్సిజన్ బెడ్కు గంటకు పది లీటర్ల ఆక్సిజన్ అవసరం అయితే ఐసీయు బెడ్‌కు గంటకు 25 లీటర్లు అవసరం అవుతుంది. వంద మంది పేషంట్లకు 8 ఆక్సిజన్, 5 ఐసియు పడకలు ఉంటాయి. శిక్షణ పొందిన సాంకేతిక నిపుణులు, నర్సులు లేకపోవడం వల్ల కూడా లీకేజ్ ఎక్కువగా ఉంటుంది. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని సగటు ఆక్సిజన్ వినియోగాన్ని అంచనా వేసి రానున్న మూడు రోజులకు ఎంత ఆక్సిజన్ అవసరం అవుతుందో తదనుగుణంగా చర్యలు తీసుకుంటే పెద్దగా ఇబ్బందులు ఉండవని మధ్యప్రదేశ్‌లో అధికారులు అనుభవపూర్వకంగా గ్రహించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చే డిమాండ్లను సార్థక్ పోర్టర్లలో నమోదు చేస్తున్నారు. మెడికల్ ఆక్సిజన్ సరఫరా దారులు, రీఫిల్ చేసేవారు, ఆక్సిజన్ సెల్ఫ్ జనరేటర్లు ఎంతస్థాయిలో ఉన్నాయో అంచనా వేయడం ద్వారా రాష్ట్ర అవసరాలకు తగ్గట్లు ఆక్సిజన్ను సేకరించడం ఇబ్బంది కాదని వారు తెలుసుకున్నారు. రాష్ట్రంలో మెడికల్ ఆక్సిజన్ ట్రక్కులు ప్రవేశించినప్పటి నుంచీ గమ్యస్థానం చేరే వరకూ ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ప్రైవేట్ రవాణాదారులను గరిష్ఠస్థాయిలో ఉపయోగించుకున్నారు. ఏయే ఆసుపత్రులు క్రయోజెనిక్ ట్యాంకులు ఉపయోగించగలవో, ఏ జిల్లాల్లో రీఫిల్లింగ్ ప్లాంట్లు ఉన్నాయో, ఏ జిల్లాల్లో ఆక్సిజన్ సెల్ఫ్ జనరేటర్లు ఉన్నాయో వర్గీకరించి వాటి కేటాయింపును పర్యవేక్షించడం ప్రారంభించారు. నిజానికి మధ్యప్రదేశ్‌కు ఏప్రిల్ 1 వరకు కేవలం 180 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్ సరఫరా మాత్రమే జరిగేది. అయితే మే 6 నాటికి ఆ రాష్ట్రం 680 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్‌ను సమీకరించగలిగింది. ఢిల్లీ వంటి చిన్న రాష్ట్రం తమకు 900 మెట్రిక్ టన్నులు కావాలని న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే, సరైన సమర్థ నిర్వహణతో అంత స్థాయిలో ఆక్సిజన్ అవసరం లేదని మధ్యప్రదేశ్ నిరూపించింది. ఆక్సిజన్ వినియోగాన్ని సమర్థంగా ఆడిట్ చేయడం వల్లనే మధ్యప్రదేశ్‌లో కొవిడ్ కేసులు పెరుగుతున్నప్పటికీ, ప్రాణ వాయువు లేకపోవడం వల్ల మరణించే వారి సంఖ్య గణనీయంగా తగ్గింది. సమర్థులైన అధికారులు సంక్షోభ సమయాల్లో తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తారనడానికి ప్రధాన ఉదాహరణ డీఆర్‌డీవో అధినేత సతీష్ రెడ్డి. నెల్లూరులో ఒక ఆసుపత్రిలో రోగులకు అత్యవసర ఆక్సిజన్ అవసరమైతే ఆయన ఆగమేఘాలపై రంగంలోకి దిగడంతో ఇస్రో నుంచి అవసరమైన సహాయం అందింది. సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో అతి తక్కువ సమయంలో దేశంలోని తొమ్మిది ప్రాంతాల్లో అత్యంతాధునిక సౌకర్యాలతో కొవిడ్ కేర్ ఆసుపత్రులు వెలిశాయి. డీఆర్‌డీవో యుద్ధ ప్రాతిపదికన ప్రముఖ ఆసుపత్రుల్లో ఆక్సిజన్ ప్లాంట్లను నెలకొల్పి ప్రాణవాయువు కొరత లేకుండా చేసే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఢిల్లీలోని ఎయిమ్స్, ఆర్‌ఎంఎల్ ఆసుపత్రుల్లో ఆ ప్లాంట్లు పనిచేయడం ప్రారంభించాయి, అంతేకాక సిలిండర్ ఆధారిత ఆక్సిజన్ వ్యవస్థ వల్ల జరిగే వృథాను అరికట్టేందుకు డీఆర్‌డీఓ నియంత్రణ వ్యవస్థల్ని ప్రవేశపెట్టింది. ఇవే కాక డీఆర్‌డీవో ప్రయోగశాలలు వేయికి పైగా సిలిండర్లను దేశవ్యాప్తంగా సరఫరా చేస్తున్నాయి. డీఆర్‌డివోకు చెందిన న్యూక్లియర్ మెడిసిన్ సంస్థ కొవిడ్‌ను అరికట్టేందుకు ఒక మాలిక్యూల్ ఔషధం 2%--%-డిజిని కేవలం ఏడాదికాలంలో రూపొందించి ఉత్పత్తి ప్రారంభించడం అభినందనీయం. అధికారులను సమర్థంగా ఉపయోగించుకునే బదులు మన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వారిని రాజకీయాల కోసం ఉపయోగించుకుంటున్నారు. రాజకీయ ప్రత్యర్థులపై కేసులు బనాయించడం, కక్షసాధింపు చర్యలకు పాల్పడడం చేస్తున్నారు. జనజీవితాలను కొవిడ్ అతలాకుతలం చేస్తున్న సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో అమర్ రాజా బ్యాటరీస్, జువారీ, సంగం డైరీ వంటి వాటిపై చర్యలకు పాల్పడడంతో పాలకుల దృష్టి ఎక్కడ ఉన్నదో అర్థమవుతోంది. తెలంగాణలో కూడా ఆరోగ్య శాఖమంత్రిని తప్పించేందుకు అధికారులను వాడుకున్న వైనం, వారు వ్యవహరించిన తీరు ఒక ప్రజాస్వామ్య సమాజంలో ఆధునిక నియంతల వ్యవహార శైలికి అద్దం పడుతోంది. కరోనా విలయ తాండవాన్ని అడ్డుకునేందుకు సర్వశక్తులు వినియోగించుకోవాల్సిన ముఖ్యమంత్రులు ఇప్పటికైనా ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. మోదీని నిందిస్తే చాలు తమను ప్రజలు క్షమిస్తారని వారనుకుంటే అది పొరపాటే అవుతుంది.

## బీరుపూర్ మండలంలో రంజాన్ పండుగ గిఫ్టులు పంపిణీ



బీరుపూర్, మే 11 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండలంలోని వివిధ గ్రామాలలో ముస్లిం మైనారిటీ సోదారులకు రంజాన్ మాసం పండుగ సందర్భంగా వస్త్రాలు ఖార్జురా గిఫ్టుల సామగ్రిని స్థానిక నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అరిఫోద్దీన్ ప్యాక్స్ చైర్మన్ ముప్పాల రాంచందర్ రావు మాజీ జడ్పీటీసీ కోలుముల రమణ సర్పంచులు ఘర్షకుర్తి శిల్పరమేష్ రిక్కల ప్రభాకర్ గుడిసె శ్రీమతి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కరోనాతో మహిళ మృతి

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి : మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన ఒక మహిళ కరోనాతో సోమవారం అర్ధరాత్రి తర్వాత మృతి చెందారు.గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు గత వారం కరోనా సోకి ఆదివారం శ్వాస సంబంధిత సమస్య తీవ్రం కావడంతో హైదరాబాద్ లోని ప్రవేటు ఆసుపత్రికి తరలించి వైద్యం నిర్వహిస్తుండగా సోమవారం రాత్రి మృతి చెందినట్లు వారు తెలిపారు.

## కరోనాను అరికట్టేందుకు ప్రజలు సహకరించాలి:కార్పొరేటర్ చేతన హరీష్



మేడిపల్లి, మే11 (ప్రజాపాలన ప్రతినిధి) :కరోనా వైరస్ వ్యాప్తి అరికట్టేందుకు ప్రజలు సహకరించాలని హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ కోరారు. కరోనా వైరస్ వ్యాప్తి నివారణ ముందస్తు చర్యల్లో భాగంగా కార్పొరేటర్ చేతన హరీష్ డివిజన్లోని వెంకట్ రెడ్డి నగర్, వాసవినగర్లలో సోడియం హైపోక్లోరైట్ ద్రావణాన్ని పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వ నియమ, నిబంధనలను పాటిస్తూ, ప్రజలందరూ కరోనా పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, సీనియర్ నాయకులు రాగి వెంకట్ రెడ్డి, పారుపల్లి హనుమంతారావు, దారం వెంకటేశ్ గుప్తా, మహిళా మోర్చ అధ్యక్షురాలు రాగి లత, రఘు గౌడ్, శివగౌడ్, రాంమచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ గిఫ్టులు



సారంగాపూర్, మే 11 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన ముస్లిం మైనారిటీ సోదారులకు రంజాన్ మాసం పండుగ సందర్భంగా వస్త్రాలు ఖార్జురా పండ్లు గిఫ్టుల సామగ్రిని స్థానిక నాయకులు అధికారులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోల జమునశ్రీనివాస్ జడ్పీటీసీ మేడిపల్లి మనోహర్ రెడ్డి తహశీల్దార్ శ్రీలత సోల్లు సురేందర్ గుర్రాల రాజేందర్ రెడ్డి ఆర్ఐ జమున లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కోరుట్ల లో సెల్ఫ్ లాక్ డౌన్



కోరుట్ల ,మే 11( ప్రజా పాలన ప్రతినిధి): ప్రస్తుతం కోరుట్ల పట్టణములో కరోనా వైరస్ సెకండ్ వేవ్ ఎక్కువ వ్యాప్తి చెందడం వలన గత 15 రోజుల నుండి పట్టణములో అనేక మంది కరోనా బారిన పడి మరణించడం జరిగినది.కావున పట్టణ ప్రజల ప్రాణాలను కాపాడుటకు సెల్ఫ్ లాక్ డౌన్ విధించుటకు మున్సిపల్ పాలకవర్గం నిర్ణయం తీసుకున్నారు.అనగా తేది:11-05-2021 నుండి 21-05-2021 వరకు అన్ని వ్యాపార, వాణిజ్య సముదాయాలు పూర్తిగా సెల్ఫ్ లాక్ డౌన్ విధించబడును కేవలం కూరగాయాలు, కిరాణ వ్యాపారస్తులు మరియు టిఫిన్ సెంటర్లు, హెూటళ్లు పార్సిల్ సర్వీస్ మాత్రమే ఉదయం 6.00 గం॥ల నుండి 10.00 గం॥ల వరకు అనుమతి , మెడికల్ మరియు అత్యవసర సేవలకు మినహాయింపు కలదని తెలిపారు.

## రాములు 7వ వర్ధంతి వేడుకలు



వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని దానిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన మాజీ మావోయిస్ట నాయకుడు కునపురి రాములు 7 వ వర్ధంతి సందర్భముగా ఆయన స్థూపం వద్ద ఆయన భార్య మార్కెట్ కమిటీ చైర్మన్ కూనపురి కవిత ఘనంగా నివాళులర్పించారు.అనంతరం స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో హమాలీలకు 100 మందికి మాస్కులు,శానిటైజర్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కీసర కిరణ్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,రైతులు,హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# కరోనా రోగులకు డాక్టర్లు ప్రేమ, మనోధైర్యం అందించాలి:జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

### రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన మందులు సంజీవనిలా పనిచేస్తున్నాయి



జగిత్యాల, మే 11 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేశ్ జిల్లాలో కరోనా బారినపడిన రోగులకు అందిస్తున్న మెరుగైన వైద్యం గురించి జిల్లా వైద్య అధికారి డా. పుప్పాల శ్రీధర్ మరియు జిల్లా ప్రధాన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. సుదక్షిణాదేవి ఆర్ఎంఓ డా. రామకృష్ణతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంను దృష్టిలో పెట్టుకొని సీఎం కేసీఆర్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఇంటింట సర్వేచేసి ముందస్తు జాగ్రత్తగా కరోనా బారిన పడకుండ వారికి డాక్టర్లు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటు మెడికల్ కిట్లు అందజేయాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జిల్లా ప్రధాన ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్లు సిబ్బంది అందుబాటులో ఉంటు పేషెంట్లతో ప్రేమ పూర్వకంగా మనోధైర్యం మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే మందులు సంజీవనిలాగా పని చేస్తున్నాయని కరోనా రెండవ దశను నియంత్రణ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా పాజిటివ్ కేసులు నమోదు కావడంతో భౌతిక దూరం పాటించి చేతులు శుభ్రంగా కడుక్కోని మస్కులు ధరించి మంచి పోషకాహారం తీసుకోని ముందు జాగ్రత్తలు పాటించడమే శ్రీరామరక్ష అని జిల్లా ప్రజలందరికీ వసంత సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో సంధ్యారాణి పాల్గొన్నారు.

## "కార్యకర్తలకు అండగా టిఆర్ఎస్ ప్రభుత్వం"

### ప్రమాదంలో మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి ఇన్సూరెన్స్ డబ్బుల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





గుమ్మడిదల, మే 11, ప్రజాపాలన ప్రతినిధి:టిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా నిలుస్తూ వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఏకైక పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని పటాన్ చేరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట గ్రామానికి చెందిన తలారి ఆంజనేయులు తెరాస పార్టీ లో క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఇతనికి టిఆర్ఎస్ పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఉండటంతో పార్టీ తరపున రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ డబ్బులు మంజూరయ్యాయి. పటాన్చెరు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా మృతుడి కుటుంబానికి మంగళవారం ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా నిలుస్తూ, ప్రతి కార్యకర్త కు రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చేయించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కె దక్కిందని ఆయనకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కుమార్ గౌడ్,టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి,సద్ది విజయ భాస్కర్ రెడ్డి,వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కరోనాతో అధైర్య పడకండి.. జాగ్రత్తలు తీసుకోండి

### మాజీ కార్పొరేటర్ పరమేశ్వర్ రెడ్డి



మేడిపల్లి, మే11 (ప్రజాపాలన ప్రతినిధి) :కరోనా వైరస్ తో భయభ్రాంతులకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మాజీ కార్పొరేటర్ మందముల్ల పరమేశ్వర్ రెడ్డి ప్రజలకు సూచించారు. కరోనా వైరస్ వ్యాప్తి విజృంభిస్తున్న తరుణంలో వైరస్ వ్యాప్తి నివారణ ముందస్తు చర్యల్లో భాగంగా మాజీ కార్పొరేటర్ పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ డివిజన్లోని శ్రీనివాస హైట్స్ లో సోడియం హైపోక్లోరైట్ పిచికారి చేయించారు. ఈ సందర్భంగా పరమేశ్వరెడ్డి మాట్లాడుతూ కరోనాను అరికట్టేందుకు ప్రజలు సహకారం ఉండాలని తెలిపారు.డివిజన్లోని కాలనీల్లో ఎప్పటికప్పుడు మున్సిపల్ సిబ్బందితో చెత్త తొలగిస్తూ, పారిశుద్ధ్యంను మెరుగు పరచడానికి కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వింగ్ ఏ అధ్యక్షులు రామకృష్ణ గుప్తా, వింగ్ బి అధ్యక్షులు శంకర్ రావు, ,శ్రీనివాస్ రెడ్డి, సతీష్ గుప్తా, రంగనాథ్, సాయిసుమన్, రమేష్,సాయి,సుంకుశేఖర్ రెడ్డి ,గొరిగ మహేష్ ,నరేష్ ,జితు పాల్గొన్నారు.

## లాక్ డౌన్ స్టార్ట్, వైన్స్ షాపులకు గిరాకి







బాలపూర్, మే 11, ప్రజాపాలన ప్రతినిధి:బాలపూర్ మండలం మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తా లో ఉన్నటువంటి వైన్ షాప్ లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లాక్డౌన్ చెప్పిన పది నిమిషాల నుంచి మందుబాబులు, మహిళాలు అధిక సంఖ్యలో ఒకరిమీద ఒకరు నెట్టుకుంటూ మందు బాటిల్స్ ను 4,5 తీసుకొని వెళ్తున్నారు. ఆ గుంపులో ఎవరికి కరోనా మహమ్మారి ఉందో... లేదో.... కరోనా పాజిటివ్ ఉన్నవారు ఎంతమందికి తగ్గిస్తున్నారో.. అందుకే ఈ కరోనా పాజిటివ్ ఇపరిమితమైన కేసులు పెరుగుతున్నాయిని ప్రజలందరూ ఆవేదన వ్యక్తం చేస్తూ, వైన్స్ యజమానులు వచ్చిన మందుబాబులను, మహిళలను భౌతిక దూరం పాటించి మందుబాబులకు బాటిల్స్ ఇవ్వగలరని ప్రజలందరూ వాపోతున్నారు. పోలీస్ సిబ్బంది చెప్పిన గాని మందుబాబులు విచ్చలవిడిగా గుంపులు గుంపులుగా రోడ్డు మీదకి వచ్చేనస్తా వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్నారని చెప్పారు. వైన్ యజమానులే మందుబాబులకు భౌతిక దూరం పాటించగలరుని ప్రజలందరూ కోరుకుంటున్నట్లు అన్నారు.

## యూజీడి పనులకు శంకుస్థాపనలు చేసిన జడ్పిటిసి కుమార్ గౌడ్



గుమ్మడిదల,మే 11, ప్రజాపాలన ప్రతినిధి: గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామ పంచాయితీ పరిధిలో గ్రామ సర్పంచ్ రాజశేఖర్ ఆధ్వర్యంలో జడ్పిటిసి కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడి) పనులకు శంకుస్థాపనలు చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు అభివృద్ధి పనులలో భాగంగా గ్రామ పంచాయతీ నిధులు సుమారు 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో యూజీడి పనులు శంకుస్థాపన చేశామని,త్వరలో పనులు ప్రారంభిస్తామని,కరోనా విపత్కర పరిస్థితుల్లో కూడా గ్రామాల అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకుడు సద్ది విజయ భాస్కర్ రెడ్డి, వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## యూజీడి పనులకు శంకుస్థాపనలు చేసిన జడ్పిటిసి కుమార్ గౌడ్



గుమ్మడిదల,11మే21,గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామ పంచాయితీ పరిధిలో గ్రామ సర్పంచ్ రాజశేఖర్ ఆధ్వర్యంలో జడ్పిటిసి కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడి) పనులకు శంకుస్థాపనలు చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు అభివృద్ధి పనులలో భాగంగా గ్రామ పంచాయతీ నిధులు సుమారు 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో యూజీడి పనులు శంకుస్థాపన చేశామని,త్వరలో పనులు ప్రారంభిస్తామని,కరోనా విపత్కర పరిస్థితుల్లో కూడా గ్రామాల అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకుడు సద్ది విజయ భాస్కర్ రెడ్డి, వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయలు పంపిణీ



వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల కేంద్రంలోని ఆటో డ్రైవర్లకు కరోనా వల్ల ప్రయాణికులు బయటికి వెళ్లక వ్యాపారం నడవక కుటుంబ పోషణ ఇబ్బంది ఎదురుకుంటున్న ఆటో డ్రైవర్లు 25 మందికి గొలుసులు నర్సింహా సౌజన్యంతో కూరగాయలు స్థానిక ఎంపిపి నూతి రమేష్ రాజు చేతుల మీదుగా సోమవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో అయిటిపాముల సత్యనారాయణ,సాయిని యాదగిరి,దుబ్బ దానయ్య,పోలెపాక సత్యనారాయణ,స్వామి,కొండూరు పాండు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చేరు, మే 11, ప్రజాపాలన ప్రతినిధి: అభివృద్ధి పనుల విషయంలో జాప్యం చేయకుండా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులకు సూచించారు.సుమారు 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో పటాన్ చేరు డివిజన్ పరిధిలోని కటిక బస్తీలో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను మంగళవారం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి జరిగే సమయంలో చిన్న చిన్న ఆటంకాలు ఎదురవ్వడం సహజమేనని అన్నారు.అదేవిధంగా ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలన్నిటిని ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తున్నట్లు అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న రామాజిపేట్ గ్రామ పంచాయితీ సిబ్బంది



రాయికల్, మే 11 (ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ మండలం రామాజిపేట్ గ్రామానికి చెందిన వృద్ధ మహిళ మంగళవారం చనిపోయింది. ఆమె కుటుంబసభ్యులకు అంత్యక్రియలు నిర్వహించే స్తోమత కూడా లేకపోవడంతో గ్రామ పంచాయితీ సిబ్బందిని ఆశ్రయించారు. సమాచారం అందుకున్న సిబ్బంది వెంటనే అంత్యక్రియలకు సంబందించిన పనులు మొదలు పెట్టి, గ్రామ పంచాయితీ వాహనంలో మృత దేహాన్ని స్మశానవాటికకు తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది,ఆశ వర్కర్లు,గ్రామానికి చెందిన కొంత మంది యువకులు పాల్గొన్నారు. అంత్యక్రియలు నిర్వహించిన వారిని గ్రామ ప్రజలు అభినందించారు.

# ఇదేనా... బంగారు తెలంగాణ.. కేసీఆర్

## కాంగ్రెస్ పార్టీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు గుగులోతు మోహన్



పాలేరు మే 11 ప్రజాపాలన ప్రతినిధి : మండలానికో 100 పడకల ఆసుపత్రి మండలానికో 1000 పడకల శ్మశానవాటిక.. ఇంటికో ఉద్యోగం ఇంటికో చావు ఇంటింటికీ నల్ల ఇంటింటికీ చిల్లర.. దళితులకు మూడెకరాల భూమిోదళితులకు ఉచితంగా కరోనా ఇవ్వడం.. ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్రూం ఇళ్ళు డబుల్ బెడ్రూం శ్మశానవాటిక ధ్యేయం.. కోటీ ఏకరాలకు నీళ్ళో కోటీ ఎకరాలను కబ్జా చేయడమే లక్ష్యం.. నిరుద్యోగులకు 3000 నిరుద్యోగ భృతి 3000 మంది నిరుద్యోగులను చంపడమే లక్ష్యం.. 100000 ఉద్యోగాలు ఇవ్వడంో 100000 బార్లు తేరవడమే లక్ష్యం.. రైతులకు ఋణమాపి రైతుల ఆత్మహత్యలు మాకు తీపి... ప్రశ్నించే వాడికి పరుపు ప్రశ్నించే వాణ్ణి నరుకు..(లాయర్ల హత్య)ఇలా చెప్పుకుంటూ పోతే మన పోసెట్టి దొర ఇచ్చిన ప్రతి హామీకి ఏదో ఒక పరమార్ధం ఉండే ఉంటుంది...కానీ పెద్ద పెద్ద చదువులు చదివిన మనకు తాగుబోతుకు ఉన్న తెలివితేటలు లేకపాయే ప్రతి ఎన్నికల్లో వాళ్ళే గెలుస్తున్నరంటే అతిశయోక్తి కాదు...మనం అస్సలు మారోద్దు లిఇలానే తాగుబోతులను గెలిపిస్తు బంగారు తెలగాణను శవాల తెలంగాణగా మారుద్దాంఈ హత్యల ఆత్మహత్యల పోరంబోకు పరిపాలన లో భాగమై ఈ తెలంగాణ రాష్ట్రాన్ని శవాల తెలంగాణగా మర్చటంలో మీ వంతు పాత్ర పోషిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ...ఈ కార్యక్రమంలో బాలాజి రవి చందు మరియూ తదిదరులు పాల్గొన్నారు

## మండలంలో 47 మందికి కరోనా పాజిటివ్

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి : మండల పరిధిలోని వలిగొండ,వర్కట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో మంగళవారం 123 మందికి కరోనా ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించగా అందులో 47 మందికి పాజిటివ్ నిర్దారణ అయిందని,వారికి కరోనా పట్ల తీసుకోవాలిసిన జాగ్రత్తలు తెలిపి,వారిని హెూమ్ క్వారెంటైన్ చేశామని డాక్టర్లు సుమన్ కళ్యాణ్,స్వామి లు తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోవిడ్ అంత్యక్రియలు



కోరుట్ల,మే 11( ప్రజా ఎ ా ల న ప్రతినిధి ):మండలంలోని కల్లూరు గ్రామ మాజీ సర్పంచ్ ,ప్రస్తుత సింగిల్ విండో డైరెక్టర్ జంగ లింబాద్రి కరోనా తో మరణించిన సందర్భంగా ఐలాపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ట్రస్ట్ ఆ ద ్ వ ర ్ య ం లో అ ం త ్ య క్రి య ల ు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఆర్గనైజర్ కుంటాల వికాస్, ధర్మారం సర్పంచ్ ఇప్ప మంగ రాజేష్ , పోడేటి శేఖర్ పాల్గొన్నారు

## కరోనా కట్టడికి అందరం కలిసికట్టుగా పని చేద్దాం

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ మే 11, ప్రజాపాలన ప్రతినిధి: ప్రతి ఒక్కరు స్వీయ నియంత్రణ పాటించాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ హితవు పలికారు. మంగళవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మోమిన్ పేట్ మండల ప్రజాప్రతినిధులతో కరోనా విపత్కర పరిస్థితులు తదుపరి కార్యాచరణ పై జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించి ప్రతి ఒక్కరి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం పలు సలహాలు, సూచనలు అందించారు. అవసరమైతే తప్ప ఇంటి నుండి బయటకి రావద్దని మాస్క్ ధరించి భౌతిక దూరం పాటించాలని తెలిపారు. శుభ అశుభకార్యాలకు వీలైనంత తక్కువ మందితో పాల్గొని భౌతిక దూరం పాటించాలని సూచించారు. లచ్య నాయక్ తండా ప్రజలు ప్రతి చిన్న అవసరానికి బయట తిరుగుతున్నారని, తద్వారా కేసులు పెరుగుతున్నాయని సర్పంచ్ తెలిపారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే లచ్యా నాయక్ పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న చోట భౌతిక దూరం పాటించాలని కోరారు. కరోనా సోకిన వ్యక్తులను ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అవసరమైన కిట్స్ అందరికి అందేలా చూడాలని తెలిపారు. వీలైనంత ఎక్కువగా కరోనా టెస్ట్ లు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు, ఉద్యోగులు ప్రజాప్రతినిధులు అందరూ కలిసికట్టుగా పనిచేసి కరోనా కట్టడికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ జూమ్ సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు నర్సింహ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్లు, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.



## ఇంటింటికి జ్వరం సర్వే చేస్తున్న మెప్మా లకు మాస్కులు సానిటైజర్ లు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ లత

మధిర, మే 11, ప్రజాపాలన ప్రతినిధి:మున్సిపాలిటీ పరిధికలెక్టర్ గారి ఆదేశాలమేరకు మధిర పట్టణంలో ఇంటింటికి వెళ్లి జ్వరం సర్వే చేస్తున్నా మున్సిపల్ సిబ్బంది అయినటువంటి మెప్మా %ాౌ% లకు ఈ రోజు మధిర మున్సిపల్ ఆఫీస్ నందు మాస్కులు మరియు సానిటైజర్లు పంపిణీ చెయ్యడం జరిగింది. చైర్ పర్సన్ శ్రీమతి మొండితోక లత గారు మాట్లాడుతూ ఇంటింటికి వెళ్ళి జ్వరం సర్వే చేస్తున్నా జ్వరం సర్వే టీమ్ కు ప్రజలందరు సహకరించగలరని కోరారు, అలాగే జ్వరం సర్వే చేస్తున్నా టీమ్ వారు కూడా సోషల్ డిస్టెన్స్ పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రవీంద్ర కుమార్ గారు, మెప్మా %ాౌ% లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మధిర మున్సిపాలిటీ ని అభివృద్ధి పదం లో నడిపిస్తాం:చైర్మన్ లత



మధిర,మే 11, ప్రజాపాలన ప్రతినిధి: మున్సిపాలిటీ పరిధిలోని 3వార్డ్ (అంబారు పేట) లో సుమారు 14.40లక్షల రూపాయలు తో సీసీ రోడ్డు నిర్మాణానికి మధిర మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత గారి చేతుల మీదగా శంకుస్థాపన చేయడం జరిగింది అనంతరం హైడ్రోక్లోర్డ్ ద్రావణి పిచకరి చేయించడం జరిగిందిఈ సందర్భంగా మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీ ని అభివృద్ధి పదంలోనడిపేందుకు సకల విధాలుగా కృషి చేస్తానని కరోనా కష్టం కలాం లో కూడా తాగు జాగ్రత్తలతో సిద్ధగా ఉన్నాం అన్ని పేర్కొన్నారుఈ కార్యక్రమం లో 3 వార్డ్ కౌన్సిలర్ భారతి, మునిసిపల్ మేనేజర్ రవీందర్ కుమార్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## మానవ సేవే మాధవసేవ

### మైలవరపు వీరభద్రం, కనుమూరి వెంకటేశ్వరావు




మధిర మే 11, ప్రజాపాలన ప్రతినిధి: మధిర రోజు ఉదయం 7గంటలకుమధిర పట్నంలో ఆజాద్ రోడ్డు ప్రముఖ సామాజిక సేవకుడు లంకా కొండయ్య నివాస ప్రాంగణంలో కరోనా రూల్స్ పాటిస్తూ కరోనా కష్టకాలంలో ఆర్థికంగా భాధపడుతున్న అభాగ్యులు దెందుకూరు గ్రామంలో షుగర్ వ్యాదితో రెండుకాళ్ళులేని వృద్ధ దంపతులుకూ అదే గ్రామంలో వితంతు మహిళకు సర్పంచ్ కోట విజయశాంతి గారి సూచనలు మేరకు,వారి ఆర్ధిక పరిస్థితి తెలియపరిచినారు మరియు సిరిపురం వికలాంగురాలు ఒక బేబీ కీ మధిర గోల్డ్ వ్యాపారి శ్రీ మైలవరపు వీరభద్రం కుమార్తె లక్ష్మి త్రిజూత (కన్యకా పరమేశ్వరి జ్యువలరీ) పుట్టినరోజు సందర్బంగా లంకా కొండయ్య సూచించిన నిరుపేద కుటుంబాలకు ప్రముఖ మధిర పట్నం %తీం% పార్టీ భాద్యులు శ్రీ కనుమూరి వెంకటేశ్వరావుగారు,వీరభద్రం గార్ల చేతులు మీద ఒక్కక్కరికి ఒక నెలకు సరిపడా పచారీ సరుకులు అందించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ లిమానవ సేవే మాధవ సేవగాలి భావించి ప్రతి ఒక్కరు ఉన్న వారు లేని వారికి సహాయం చేయాలనీ తెలియ పరిచినారు. ఈ కార్యక్రమంలో లంకా సేవా ఫౌండేషన్ వాలంటీర్లు కరుణ లియోనా, అధిములం వెంకటేశ్వర్లు శ్యామ్ కుమార్, అంజి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| టి. సురేష్‌చారి | ఆసిఫాబాద్ | 9000983108 |
| అన్వర్ బాషా | కుత్బుల్లాపూర్ | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | పరిగి | 966410714 |
| సి.మోహన్ | క్యాతనపల్లి | 9849720940 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓవి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| జి.కోటేశ్వరరావు | మధిర రూరల్ | 7793953443 |


## కరోనా కట్టడికి ఇంటింటికి పిచికారి





బాలపూర్, మే 11, ప్రజాపాలన ప్రతినిధి:తెరాస ఇన్చార్జి వంటేరు నరసింహారెడ్డి కాలనీ వాసులకు ధైర్యం తో పాటు జాగ్రత్తలు చెప్పారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 20వ డివిజన్ లో తెరాస ఇంచార్జి వంటేరు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారంనాడు గాయత్రి నగర్ లో ఇంటింటికి హైడ్రోక్లోరైడ్ ద్రావణాన్ని (స్ప్రే) పిచికారి చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదేశానుసారం గా కాలనీవాసులు సురక్షితంగా ఉండాలని ఉద్దేశంతో కరోనా మహమ్మారి విలయతాండవం చేస్తున్న సందర్భంలో కాలనీ వాసులకు ధైర్యంతో పాటు కరోనా ను తరిమి కొట్టాలని, అదే విధంగా కాలనీవాసులు అందరికీ జాగ్రత్తలు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెరాస సీనియర్ నాయకులు బాలప్ప, బండి నాగేష్, సుదర్శన్ రెడ్డి, మల్లారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, శ్రావణ్ కుమార్ రెడ్డి, కాలని అధ్యక్షులు ఆంజనేయులు, నరసింహస్వామి టెంపుల్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

## 20వ డివిజన్ కార్పొరేటర్ ఇంటింటికి ఫీవర్ సర్వే

బాలపూర్, మే 11, ప్రజాపాలన ప్రతినిధి: గాయత్రీ నగర్ కాలనీలో యోగక్షేమాలు తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్. బాలపూర్ మండలం మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్ గాయత్రీ నగర్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తో పాటు కలిసి స్థానిక కార్పొరేటర్ మద్ది సబిత రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ మాట్లాడుతూ..... కరోనా పెరుగుతుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహించి, కాలనీ వాసులను అడిగి యోగక్షేమాలు తెల్సుకునారు. కరోనా పాజిటివ్ వచ్చిన వాళ్లకు మందులు పంపిణీ చేశారు. కరోనా పాజిటివ్ వచ్చిన వాళ్ళు మనోధైర్యం తో ఉండాలని జలుబు, దగ్గు, జరము , వచ్చినవారు జాగ్రత్తలతో పాటు మందులు తీసుకోవాలని చెప్పారు. అలాగే కోవిడ్ టెస్ట్ చేయించుకోవాలని తగిన జాగ్రత్తలు పాటించాలని అత్యవసరం ఉంటేనే బయిటికి వెళ్ళాలని మాస్కులు పెట్టుకోవాలినీ, బౌతిక దూరం పాటించాలని, కార్పొరేషన్ కార్పొరేటర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మద్ది సబిత రాజశేఖర్ రెడ్డి, బిజెపి మహిళ నాయకురాలు పద్మజ , ఆశ వర్కర్స్ సునీత,రజినీ, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.



## తెరాస నాయకుల్ని పరామర్శించిన ఎమ్మెల్యే

పరిగి,మే 11, ప్రజాపాలన ప్రతినిధి: పరిగి నియోజక వర్గం దోమ మండల కేంద్రానికి చెందిన జిల్లా గ్రంథాలయ శాఖ డైరెక్టర్ యాదయ్య గౌడ్ జర్నలిస్ట్ వెంకటయ్యలకు పితృ వియోగం జరగడంతో వారి కుటుంబ సభ్యులను పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి వారిని పరామర్శించటం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు మండలపరిధిలో కోవిడ్ వ్యాప్తి పరిస్తుతులపై సర్పంచ్ కె రాజిరెడ్డి ని అడిగి తెలుసుకొని అనంతరం వైద్యులు డా,, మునిబ్ తో ఫోన్ లో మాట్లాడారు.వైరస్ వ్యాప్తి తీవ్రంగా ఉన్నందున ఎలాంటి చెర్యలు తీసుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు.టెస్టుల సంఖ్యను పెంచి వ్యాక్సిన్ కూడా అందరికి అందేలా చూడాలని అన్నారు.



# బిసి నోట్‌బుక్

# సమాజం ప్రభుత్వం, ఒక తల్లిలా, ఒక తండ్రిలా ఉండాలి



ఉ.50. ముందే చెప్పినట్టు మానవ సమాజం తొలినుండి పిల్లలను, నిస్సహాయులను రక్షించుకుంటూ ముందుకు సాగింది. తల్లి తన ప్రాణాలను సైతం పణం పెట్టి తన పిల్లలను కాపాడుకుని తాను మరణించిన సంఘటనలు నేటికీ నిత్యం గమనించవచ్చు. అలా మానవ సమాజ చరిత్ర బాల్య దశలో ఉన్న గణ, తెగ, జనపద, వర్ణ, కుల, భాష, సంస్కృతి, సమాజాలను పెద్దలు తమ భుజాలమీద మోసుకుంటూ అందరూ కలిసి గమ్యంవైపు సాగడం కోసం అనేక బాధ్యతలు, కర్తవ్యాలు, సంస్కృతి, మానవీయ విలువలు, త్యాగాలు, సంస్కారాలు, వైజ్ఞానిక ఆవిష్కరణలు వెనుకబడిన ప్రజలకు, సమాజాలకు, కులాలకు, వర్గాలకు, ప్రాంతాలకు, దేశాలకు, పిల్లలకు, మహిళలకు అందిస్తూ కలిసి ముందుకు సాగడమే మానవ పరిణామ అంతిమ లక్ష్యం.

ఎదుగుతున్నవారిలా ఎదగాల్సిన వారికోసం, సమానత్వం కోసం...

ఉ.51. భారత పౌరులు, భారత ప్రజలు, సమస్థ, వర్ణ, వర్గ, కుల, లింగ, జాతి, మత, భాష, ప్రాంత, సంస్కృతి, విశ్వాసాలు, ఆచారాలు, మధ్య వివక్షత లేని, అసమానతలు లేని, అవమానాలు లేని, అందరూ సమాన గౌరవంతో కలిసి జీవించడం భారత రాజ్యాంగ లక్ష్యం. మనకివి భారత రాజ్యాంగం ఆర్టికల్స్ 12, 13, 14, 15, 16, 17, 18, 19, 21, 29, 31బి, 46, 337, 338, 339, 340, 341, 371, 371డి మొదలైన ఆర్టికల్స్‌లో పొందుపర్చడం జరిగింది.

ఉ.52. అభివృద్ధి, అవకాశాలు, ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం, స్వేచ్ఛా సమానత్వం, సౌభ్రాతృత్వం, సంస్కారం, చైతన్యం, నైపుణ్యాలు, సౌఖ్యాలు, అధికారం, వనరులు, ఉపాధి, ఉద్యోగాలు, పరిశ్రమలు, మార్కెటింగ్ ఆర్థిక, సామాజిక రంగాల్లో సాధికారికత అందినవారికి, అందనివారికి మధ్య అంతరాలను తగ్గిస్తూ... అందనివారికి అందించే కృషికి ప్రాధాన్యత ఇవ్వడం రాజ్యాంగ లక్ష్యాల్లో ఒకటి.

లక్ష్యాలకు, ఆచరణకు, ఆకాంక్షలకు మధ్య సమన్వయం

ఉ.53. భారత రాజ్యాంగంలో ఏం రాసుకున్నామో, ఏమేం సవరణలు చేసుకున్నామో, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఏమేం ఉన్నాయో, అవి ఏ మేరకు సాధించామో, అందించబడ్డాయో రాజ్యాంగంలో రాసుకున్నవాటికి, అమలవుతున్న వాటికి, ఆయా సామాజిక వర్గాల ఆకాంక్షలకు మధ్య సమన్వయం, సంశ్లేషణ, తులనాత్మక పరిశీలన, వైరుధ్యం, అంతరం ఎలా కొనసాగుతున్నాయో తెలుసుకోవడం, తెలపడం అవసరం అనిపించింది.

బీసీ విద్యార్థులకు, యువతరానికి శిక్షణా తరగతుల కోసం...

ఉ.54. ఈ 'బీసీ నోట్‌బుక్' భారత రాజ్యాంగంలో బీసీల గురించి, రిజర్వేషన్ల గురించి పేర్కొన్న ఆర్టికల్స్, క్లాజులు, వాటి పూర్వపరాలు, వాటితోపాటు కొన్ని అనుభవాలు, అవగాహనలు, నూతన అవసరాల గురించి ఒక అవగాహన కోసం బీసీలకు గ్రామీణ, పట్టణ, సామాన్య పౌరులకు, భారత రాజ్యాంగం గురించి విద్యార్థులకు, యువతరానికి శిక్షణ తరగతులు నిర్వహించే వారికి అవసరమయ్యే అంశాలను, వాటి నేపథ్యాలను, వాటిపట్ల బీసీలకు, బీసీ ఉద్యమకారులకు, బీసీ సామాజిక శాస్త్రవేత్తలకు గల ప్రత్యేక విశిష్ట అభిప్రాయాలను, పరిశీలన అంశాలను కూడా కొంతమేరకు తెలుసుకోవడం కోసం తద్వారా సమాజ ఆమోదం పొంది, సామాజిక న్యాయం ద్వారా సామాజిక మార్పు, సమానత్వం, సమాన ప్రాతినిధ్యం, అవకాశాలు పొందడం కోసం ఉపయోగ పడుతాయి.

భారత ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలు

ఉ.55. భారత రాజ్యాంగం బహుళ పార్టీ ప్రజాస్వామ్య వ్యవస్థను అభిలషించింది. అందుకు భారత రాజ్యాంగం కొన్ని ప్రాథమిక లక్ష్యాలను మూలస్తంభాలను ఏర్పరిచింది.

1. ప్రజా ప్రాతినిధ్య వ్యవస్థ, చట్టసభలు.
2. పరిపాలనా వ్యవస్థ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాలు.
3. న్యాయ వ్యవస్థ, న్యాయ పాలన, న్యాయస్థానాలు.

రాజ్యాంగంలోని అంశాలు

ఉ.56. రాజ్యాంగం ప్రధానంగా మూడు స్తంభాలపై నిర్మించబడింది. 1) ప్రజల ప్రాతినిధ్యం, చట్టసభలు 2) పరిపాలనా యంత్రాంగం, 3) న్యాయ వ్యవస్థ. భావ ప్రకటనా స్వేచ్ఛను, పత్రికా స్వేచ్ఛను నాల్గవ స్తంభంగా పేర్కొంటారు. ఈ నాలుగు భారత రాజ్యాంగంలో 395 ఆర్టికల్స్ 22 పార్టులలో 103 రాజ్యాంగ సవరణలలో ఏదో ఒక రూపంలో కనపడుతుంటాయి.

ఉ.57. అభివృద్ధి, అధికారం, సహజ వనరులపై, మానవ వనరులపై ఆధిపత్యం, విద్య, నైపుణ్యం, ఆధునిక వైజ్ఞానిక ఆవిష్కరణలు, వాటి ఫలాలు, సామాజిక గౌరవం మొదలైనవి ప్రజలలో, సామాజిక వర్గాలలో, దేశాలలో అవి అందినవారికి, అవి అందని వారికి మధ్య అంతరం తొలగించడానికి... సామాజిక న్యాయం, సామాజిక మార్పు శాంతియుతంగా సాగడానికి సమాన హక్కులు, సమాన అవకాశాలు పొందడానికి, అందుకోవడానికి ప్రత్యేక కృషి అవసరమని భావించడం జరిగింది. మన రాజ్యాంగ లక్ష్యాలని చేరుకునే విధంగా పనిచేసే సంస్థలు ఎన్నో ఉన్నాయి. ఇంకా విస్తరిస్తున్నాయి. వాటిలో జాతీయ, రాష్ట్ర బి.సి కమిషన్‌ల వ్యవస్థ ఒకటి. సమాచార హక్కు గురించి, మహిళల హక్కు గురించి, అనేక గ్రంథాలు వెలువడ్డాయి. రాజ్యాంగంలోని అంశాలను పేర్కొంటూ, విస్తరిస్తూ, వ్యాఖ్యా నిస్తూ, బీసీల దృష్టికోణంతో, బీసీల ప్రయోజనాలకోసం, బీసీల అభివృద్ధికోసం, వెలువడిన గ్రంథాలు అరుదు.

భారతీయ చరిత్ర నిర్మాతలుగా శూద్రులు:

ఉ.58. బీసీల గురించి రాసిన పుస్తకాలు, సామాజిక శాస్త్ర గ్రంథాలు, చరిత్రలోవారు నిర్ణయించిన పాత్ర, ప్రాధాన్యత, రాజకీయ, ఆర్థిక, శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలు సంపద సృష్టి, ఉత్పత్తులు, సేవలు ద్వారా ప్రపంచానికి వెలుగులు అందించిన కృషి గురించిన రచనలు, వెలుగులోకి రావాలి. ఆయా వృత్తులు, వృత్తి నైపుణ్యాలు, గ్రామీణ, స్వయం పోషక, ఆర్థిక వ్యవస్థకు పునాదియైన కుల వ్యవస్థలో గ్రామాల్లో, పట్టణాల్లో, రాజ్యాల్లో శూద్రులు సృష్టించిన సంపద, ఉత్పత్తులు, సేవలు, ఖనిజాల వెలికితీత, నగలు; నాణేలు, కోటలు, భవన నిర్మాణాలు, వస్త్రాలు, కత్తులు మొదలైన సమస్థ సంపదలు సృష్టికర్తలు శూద్రులే. భారతీయ సంపద, సామాజిక చరిత్ర నిర్మాతలు, శూద్రులే.

ఉ.59. వేల ఏళ్ళుగా శూద్రులే సైంటిస్టులుగా, నిపుణులుగా ఏక కాలంలో కొనసాగిన చరిత్ర గురించిన పుస్తకాలు, అధ్యయనాలు, అసలు శూద్రుల జీవితాలు, సంస్కృతి గురించి, జీవన ప్రమాణాల గురించి, ఫిక్షన్, నాన్-ఫిక్షన్ రచనలు ఏమేం ఉన్నాయో అని ఆయా గ్రంథాలయ అధికారులను, తెలుగు అకాడమీని, తదితర ప్రభుత్వ సంబంధిత శాఖలను, అడగడం జరిగింది. అలాంటివి పెద్దగా లేవని, అందుకు ప్రత్యేక కృషి, ప్రత్యేక ప్రచురణలు ఏమీ జరగలేదని వారు చెప్పడం జరిగింది. ఇలా వేల యేళ్ళ చరిత్రలో సకల సంపదలను సృష్టించిన శూద్రుల గురించి చరిత్ర, చరిత్రలో నిర్వహించిన పాత్ర, ప్రాధాన్యత నిర్లక్ష్యం చేయబడింది.

దేశ పునర్నిర్మాణంలో శూద్రులు

ఉ.60. స్వాతంత్ర్యానంతరం కూడా చరిత్రలో శూద్రులు నిర్వహించిన మహోన్నత పాత్రను వదిలివేసి, కొందరి చరిత్రను అందరి చరిత్రగా ముందుకు తేవడం నిత్యం జరుగుతున్నది. ఆ చరిత్రే నిజమైన చరిత్రగా పాఠ్యపుస్తకాల్లో, రేడియో, టీవీ, సినిమా, ప్రభుత్వ, ప్రభుత్వేతర, ప్రయివేటు రంగాల్లో, విద్యారంగంలో ఒక్కటేమిటి, అన్ని రంగాల్లో కొన్ని సామాజిక వర్గాల ఆధిపత్యం నిరంతరం స్థిరపరిచి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను కించపరిచే, అవమానించే వ్యాసాలు, గ్రంథాలు, సామాజిక శాస్త్రాలు, ప్రాచీన సాహిత్యం పేరిట వెలువరిస్తున్న అనేక గ్రంథాలు, వ్యాఖ్యానాలు, ప్రవచనాలు, సభలు, సదస్సులు ఊరేగింపులు చూస్తున్నాము.

ఫూలే, భాగ్యరెడ్డివర్మ, అంబేద్కర్, పెరియార్ రామస్వామి, లోహియా.

ఉ.61. జాతీయ ఉద్యమ కాలంలో మహాత్మా జ్యోతిబా ఫూలే, సావిత్రిబాయి ఫూలే, పెరియార్ రామస్వామి నాయకర్, నారాయణగురు, డా॥ బి.ఆర్. అంబేద్కర్, భాగ్యరెడ్డి వర్మ, రామ్‌మనోహర్ లోహియా, అనంతరామన్ కమిషన్, బి.పి. మండల్ కమిషన్, మురళీధర్‌రావు కమిషన్, ఆయా రాష్ట్రాల బీసీ కమిషన్లు ఎంతో కృషి చేశారు. తాత్విక భూమికను ఏర్పాటు చేయడంలో డా॥ బి.ఆర్. అంబేద్కర్ కృషి మహోన్నతమైనది. బీసీలపట్ల, బీసీల గురించి, బీసీలకోసం, బీసీల ద్వారా, బీసీల దృష్టి కోణంతో ఒక అంబేద్కర్‌లా సమస్థ అంశాలను విశ్లేషించి, పరిశీలించి, వ్యాఖ్యానించి, ఒక తాత్విక భూమికను రూపొందించడం అనే అంశం ఇంకా సాధించవలసే ఉన్నది.

పెరియార్ రామస్వామి, బి.పి. మండల్, రాం మనోహర్ లోహియా...

ఉ.62. ఫూలే స్ఫూర్తితో 1902లో రిజర్వేషన్లు అమలు జరిపిన ఛత్రపతి సాహు మహరాజ్ చరిత్రలో వైతాళికుడు. పెరియార్ రామస్వామి జాతీయ ఉద్యమ కాలంలో రిజర్వేషన్లకు, స్వాతంత్ర్యానంతరం తమిళనాడులో బీసీ రిజర్వేషన్లకు ఉద్యమించి మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా సాధించిన మహనీయుడు. ఓబీసీల గురించి, సామాజిక, రాజకీయ రంగంలో విశేష కృషి చేసిన రాం మనోహర్ లోహియా, వారి స్ఫూర్తితో ముందుకు సాగిన బి.పి. మండల్ దేశంలోని ఓబీసీలకు ప్రాతఃస్మరణీయులు.

బీసీ, ఎస్సీ, ఎస్టీల నిర్వచనాలు

ఉ.63. రాజ్యాంగంలో షెడ్యూల్ క్యాస్ట్‌లు అని, షెడ్యూల్ తెగలు అని, బీసీల విషయానికి వస్తే బ్యాక్‌వర్డ్ క్లాసెస్ అన్నారు. క్లాస్ అనే పదం బీసీలకు మాత్రమే ఎందుకు వాడారు? ఎస్సీ, ఎస్టీలు కూడా క్లాసెసేకదా! ఎస్సీలను షెడ్యూల్ క్యాస్ట్ క్లాసెస్ అని, షెడ్యూల్ తెగల క్లాసెస్ అని, బ్యాక్‌వర్డ్ క్యాస్ట్ క్లాసెస్ అని పూర్తి అర్థం తీసుకోవడం అవసరం. బీసీలవలెనే ఎస్సీ, ఎస్టీల్లో కూడా అనేక సామాజిక వర్గాలు, కులాలు, అంతరాలు ఉన్నాయి.

బీసీల గురించి బీసీల ఆలోచనలు ఆకాంక్షల క్రోడీకరణ

ఉ.64. భారత రాజ్యాంగం గురించి, తీర్పుల గురించి, చట్టాల గురించి, ఆర్టికల్స్ గురించి, బీసీల గురించి ఆలోచించిన, వ్యక్తీకరించిన అనేక భావాలను, అనుభవాలను, సూచనలను, ఆకాంక్షలను క్రోడీకరిస్తూ భారత రాజ్యాంగంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సమస్థ రంగాల్లో జనాభా దామాషా మేరకు అందుకోవడానికి చేయాల్సిన రాజ్యాంగ సవరణలు, మార్పులు, చేర్పులు, వివరణలు కూడా రికార్డు చేయడం జరిగింది. అనేక సామాజిక వర్గాల, కులాల, వైవిధ్యపూరిత మైన, సంపన్నమైన భావాలను ఒకచోట తీసుకురావడం ద్వారా అనేక కులాలుగా చీలి ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల ఆకాంక్షలను కొంతమేర కైనా రికార్డు చేసినట్లవుతుందని భావించి, చేర్చడం జరిగింది. ఈ 'బీసీ నోట్‌బుక్' బీసీల పట్ల, వారి అభివృద్ధి పట్ల విశేషమైన, నూతన ఆలోచనలను, పథకాలను, బీసీల దృష్టి కోణంలో ముందుకు తీసుకురావాలనే ఆకాంక్షతో వెలువడుతున్నది.

కృతజ్ఞతలు – రిసోర్స్

ఉ.65. ఈ రచనా క్రమంలో ఎందరో సహకరించారు. ఎన్నో గ్రంథాలు ఉపకరించాయి. ముఖ్యంగా...

1. రాజ్యాంగ పరిషత్ సభ్యుల సంతకాలతో రూపొందిన భారత రాజ్యాంగ తొలి ప్రతి.
2. ఎన్.కె. ఆచార్యగారి 'భారత సంవిధానం 1950' (ఆరవ ముద్రణ 2017),
3. పెండ్యాల సత్యనారాయణగారి 'భారత రాజ్యాంగము' (నూతన ముద్రణ, 2018),
4. డా॥ హారతీ ద్వారకానాథ్, కె. సాయిబాబాగారి 'భారత రాజ్యాంగం' తెలుగు అకాడమి ప్రతి (2వ ముద్రణ 2017),
5. పడాల రామారెడ్డిగారి 'భారత రాజ్యాంగము' (14వ ముద్రణ 2017).
6. డా॥ దుర్గాదాన్ బసుగారి 'ఇంట్రొడక్షన్ టు ద కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా' (22వ ఎడిషన్ 2015),
7. వి.ఎన్. శుక్ల గారి 'కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా',
8. ఎం.వి. పైలి గారి 'కాన్‌స్టిట్యూషనల్ ఎమెండ్‌మెంట్స్ ఇన్ ఇండియా' – యూనివర్సల్ పబ్లికేషన్స్ 2018
9. గ్రాన్‌విల్లే ఆస్టిన్ రాసిన 'ఇండియన్ కాన్‌స్టిట్యూషన్; కార్నర్ స్టోన్ ఆఫ్ ఏ నేషన్' – ఆక్స్‌ఫర్డ్.
10. జె.సి. జోహారిగారి 'ఇండియన్ గవర్నమెంట్, పాలిటిక్స్'
11. అనేక ఇతర రిసోర్సులు కాకా కాలేల్కర్, బి.పి. మండల్, అనంతరామన్, ఎల్.జి. హవనూర్, అంబాదాస్, జస్టిస్ తిరు జనార్ధనమ్, జస్టిస్ చిన్నపరెడ్డి, ఎన్.కె. మురళీధర్‌రావు, సత్యనాధన్, దాల్వ సుబ్రహ్మణ్యం తదితర కమిషన్ రిపోర్టులు, అధ్యయనాలు, సిఫారసులు,
12. పి.ఎన్. కృష్ణన్, బి.ఎన్. రాములుగారి 'సామాజిక న్యాయం' హైదరాబాద్ బుక్ ట్రస్ట్ ప్రచురణలు, క్వెస్ట్ ప్రచురణలు, గూగుల్, వికీపీడియాతోపాటు...

...అనేక చర్చలు, సంభాషణలు, ఆయా సభలు, సమావేశాల్లో అడిగిన ప్రశ్నలు, సందేహాలు, స్వీయ అనుభవాలు, తెలంగాణ బీసీ కమిషన్ అధ్యయనాలు, ప్రజాభిప్రాయ సేకరణలు, ప్రభుత్వ శాఖల సమాచార సేకరణలు, నిత్యం కలిసే జన ప్రవాహం నిత్య జీవిత సమస్యలు, పరిష్కారాలు మొదలైనవి ఎన్నో ఈ రచన ఇలా రూపొందడానికి తోడ్పడ్డాయి. తెలుగు అనువాదాలను ఆయా గ్రంథాలనుండి తీసుకొని కాస్త వ్యవహారిక భాషకు అనుకూలంగా తిరిగి అనువదించడంతో పాటు, పరిచయం, వివరణ, వ్యాఖ్యానం, స్వీయ అధ్యయన అనుభవాలు, భవిష్యత్ కర్తవ్యాలు అనుసరించి పేర్కొనడం జరిగింది. ఇలా అమూల్యమైన ప్రత్యక్ష, పరోక్ష సహకారం మరువలేనిది. అందరికి కృతజ్ఞతలు. ఇది స్వీయ రచన అనడం కన్నా, అనేక రచనలనుండి, భావాలనుండి ఒకచోట చేర్చిన సంకలనం అనడం సబబుగా ఉంటుంది. ఇందులో కొన్ని ఆర్టికల్స్, వివరణలు ఆయా సందర్భాలలో మళ్ళీ మళ్ళీ వస్తుంటాయి. అవి ఆయా సందర్భాల్లో ఎక్కడికక్కడ స్పష్టత, అవగాహన పెరగడానికి తోడ్పడతాయి.

ఉ.66. సందేశాలు అందించిన న్యాయమూర్తులు గౌ॥ జస్టిస్ ఎం.ఎన్. రావు, జస్టిస్ ఈశ్వరయ్య గార్లకు, గౌరవనీయులైన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుగారికి, ఆర్థిక శాఖామంత్రి ఈటల రాజేందర్‌గారికి, బి.సి. సంక్షేమ శాఖామంత్రి జోగు రామన్నగారికి, శాసనమండలి ఛైర్మన్ స్వామిగౌడ్ గారికి, శాసనసభ స్పీకర్ మధుసూధనా చారిగారికి..., దక్షిణాది రాష్ట్రాల బీసీ కమిషన్ సదస్సు నిర్వహించిన కర్నాటక రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ హెచ్. కాంతారాజగారికి, జాతీయ బీసీ వర్గీకరణ కమిషన్ ఛైర్‌పర్సన్ జస్టిస్ రోహిణి గారికి...

తెలంగాణ బీసీ కమిషన్ సభ్యులు డా॥ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, డా॥ ఆంజనేయ గౌడ్, శ్రీ జూలూరు గౌరీశంకర్ గార్లకు, అనేక విధాలుగా సహకరిస్తున్న ప్రభుత్వ సంక్షేమ సలహాదారు భూపాల్‌రెడ్డిగారికి, అశోక్ కుమార్, ఐఏఎస్; బి. వెంకటేశం, ఐఏఎస్ గార్లకు, శ్రీమతి జి.డి. అరుణ, ఐఏఎస్ రిటైర్డ్‌గారికి, మైనారిటీ అధ్యయన కమిషన్ ఛైర్మన్ జి. సుధీర్ ఐఏఎస్ రిటైర్డ్‌గారికి, శ్రీమతి అనితా రాజేంద్ర, ఐఏఎస్, మెంబర్ సెక్రటరీ, తెలంగాణ బి.సి. కమిషన్, స్పెషల్ ఆఫీసర్ వనమాల చంద్రశేఖర్ గార్లకు, రాష్ట్రవ్యాప్త పర్యటనల్లో సహకరిస్తున్న ప్రభుత్వ యంత్రాంగానికి, ఆయా సామాజిక వర్గాల సంఘాల వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు.

**(తరువాయి భాగం రేపటి సంచికలో..)**

## గులాబీలో ఉత్కంఠ

హైదరాబాద్, మే 11,:టీఆర్ఎస్‌లో నిశ్శబ్దంతోపాటు ఉత్కంఠ నెలకొంది. ఎప్పుడేం జరుగుతుందో ఎవరికీ తెలియడంలేదు. ఆ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ వ్యూహాలు కీలక నేతలకు సైతం అంతుచిక్కడంలేదు. మంత్రివర్గం నుంచి ఈటల రాజేందర్ బర్తరఫ్, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధు అరెస్టు వంటి వరుస పరిణామాల నేపథ్యంలో ఈ పరిస్థితి నెలకొంది. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరుగుతుందని, అవినీతి, ఇతర ఆరోపణలు ఎదుర్కొంటున్నవారికి ఉద్వాసన తప్పదనే ప్రచారం జరుగుతోంది. పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, నేతలపై కూడా కఠిన చర్యలు తప్పవనే సంకేతాలు వెలువడుతున్నాయి. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై కీలక నేతలు సహా ఏ ఒక్కరూ నోరువిప్పడంలేదు. ఏడాదిలో జరిగిన దుబ్బాక ఉపఎన్నిక, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలతో టీఆర్ఎస్ కుదుపునకు లోనైంది. రాష్ట్ర రాజకీయాల్లో ఒక్కసారిగా బీజేపీ దూకుడు పెంచడంతో సుమారు రెండు నెలలపాటు పరిస్థితులను మదింపు చేసిన కేసీఆర్ తన వ్యూహానికి పదును పెట్టారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం, బీజేపీ దూకుడుకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఆయన ఈ ఏడాది ఫిబ్రవరి మొదటివారంలో వ్యూహం అమలుకు శ్రీకారం చుట్టారు.ఫిబ్రవరి 7న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య ప్రజాప్రతినిదులు, పార్టీ రాష్ట్ర కార్యవర్గంతో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. తాను సీఎంగా పదేళ్లు కొనసాగుతానని కుండబద్దలు కొట్టడంతోపాటు పార్టీ లైన్ దాటి మాట్లాడేవారిపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. పార్టీ సంస్థాగత బలోపేతం కోసం సభ్యత్వ నమోదు, కమిటీల ఏర్పాటు షెడ్యూలును ప్రకటించారు. దుబ్బాక, గ్రేటర్ ఎన్నికల ఫలితాలతో దూకుడు పెంచిన బీజేపీకి అడ్డుకట్ట వేసేందుకు టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆ తర్వాత జరిగిన ఇతర ఎన్నికలను అస్త్రంగా ప్రయోగించారు. శాసనమండలి పట్టభద్రుల కోటా ఎన్నికల్లో 'నల్లగొండ? ఖమ్మం? వరంగల్'స్థానాన్ని నిలబెట్టుకోవడంతోపాటు బీజేపీ సిట్టింగ్ స్థానం 'హైదరాబాద్? రంగారెడ్డి? మహబూబ్‌నగర్'ను టీఆర్ఎస్ కైవసం చేసుకుంది. పట్టభద్రుల కోటా ఎన్నికల ఫలితాల్లో బీజేపీని ఆత్మరక్షణలోకి నెట్టిన కేసీఆర్ సాగర్ ఉప ఎన్నికలో డిపాజిట్ దక్కకుండా చేయడం ద్వారా టీఆర్ఎస్ శిబిరంలో మునుపటి ఆత్మవిశ్వాసాన్ని నింపారు. శాసనసభలో ఇదివరకే కాంగ్రెస్ శాసనసభాపక్షం టీఆర్ఎస్‌లో విలీనం కాగా, గత నెలలో టీడీపీ లెజిస్లేచర్ పార్టీ కూడా టీఆర్ఎస్‌లో విలీనమైంది

## మావోయిస్టులపై కరోనా వేటు..!



ఖమ్మం, మే 11, : మావోయిస్టులపై సైతం కరోనా ఎఫెక్ట్ పడుతోంది. ప్రస్తుతం కోవిడ్ పరిస్థితులు మావోలకు ఇబ్బందికరంగా మారినట్లు తెలుస్తోంది. మావోల్లో కొందరు కరోనా బారినపడి ఉక్కిరిబిక్కిరి అవుతున్నట్లు పోలీస్ వర్గాలకు సమాచారం అందుతోంది. మెరుగైన వైద్యం కోసం వారు ఎదురు చూస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో మావోయిస్టుల రాక కొసం పోలీసులు ప్రయత్నాలు మొదలు పెట్టారు. పార్టీని వీడి వస్తే వైద్య సదుపాయం అందించడంతో పాటు ఆర్థికంగా కూడా అండగా ఉంటామని భరోసా ఇచ్చే విధంగా హామీ ఇస్తున్నారు.ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ రీజన్ పరిధిలో దంతేవాడ, బీజాపూర్, సుక్మా జిల్లాలో సుమారు 70 నుంచి100 మంది వరకు మావోయిస్టులకు కరోనా సోకినట్లు సమాచారం. ఈ విషయాన్ని పోలీస్ వర్గాలు కూడా దృవీకరిస్తున్నాయి. కరోనా పాటు ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు తెలుస్తుంది. వీరిలో మోస్ట్ వాంటెడ్ మహిళ మావోయిస్టు సుజాత (25లక్షల రూపాయల రివార్డ్),తో పాటు 10 లక్షల రూపాయల రివార్డులు కలిగిన మావోయిస్టులు జయలాల్, దినేష్‌లు ఉన్నట్లు సమాచారం.కోవిడ్‌తో బాధపడుతున్న మావోలు జనజీవన ప్రవంతిలోకి వచ్చినట్లయితే వారందరికీ ప్రభుత్వం తరపున మంచి వైద్యం అందిస్తామని దంతేవాడ ఏస్పీ అభిషేక్ పల్లవ్ హామీ ఇచ్చారు. మరోవైపు మావోయిస్టుల్లో కొందరు కోవిడ్ బారినపడి ప్రాణాలు కోల్పోయినట్టుగా తెలుస్తోంది. మృతుల అంత్యక్రియలకు సంబంధించిన దృశ్యాలు కొని? సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.వైరస్ బారిన పడుతున్న మావోయిస్ట్ పార్టీలోని కొంతమంది నాయకులు, దళ సభ్యులు కూడా ఉన్నట్లు తమకు సమాచారం అందిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ సునీల్ దత్ చెప్పారు. వీరిలో కొంతమంది వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు తెలుస్తుందని, ఇందులో అగ్ర నాయకులు కూడా ఉన్నరన్నారు. కరోనా కారణంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న మావోయిస్టు పార్టీ నాయకులు ఎవరైనా వైద్య సదుపాయాలు కావాలనుకుంటే పార్టీ విడి రావాలని సూచిస్తున్నారు. పోలీసువారి సహాయం తీసుకొని చికిత్స చేయించుకొవాలన్నారు.

# "సర్దార్" లో సెట్స్ కు భారీ ఖర్చు.!




కోలీవుడ్ టాలెంటెడ్ హీరో కార్తీ హీరోగా రాశీ ఖన్నా హీరోయిన్ గా నటిస్తున్న లేటెస్ట్ చిత్రం "సర్దార్". టాలెంటెడ్ దర్శకత్వం అక్కడి దర్శకుడు పి ఎస్ మిత్రన్ వహిస్తున్న ఈ చిత్రం నుంచి ఇటీవల వచ్చిన మోషన్ పోస్టర్ తో మంచి అంచనాలు కూడా రేకెత్తాయి. అయితే ఈ చిత్రం కథానుసారం కార్తీ ఓ ఓల్డ్ గెటప్ లో ఖైదీలా కనిపిస్తున్నాడు. అలాగే మన దేశభక్తి తరహా చిత్రాల్లానే ఇది కూడా కనిపిస్తుంది. అయితే ఈ చిత్రానికి సంబంధించి గత కొన్ని రోజుల కితమే భారీ జైలు సెట్ వేస్తున్నారని టాక్ బయటకి వచ్చింది. మరి దాని కోసమో కానీ ఇతర సెట్స్ కు కూడా మేకర్స్ ఏకంగా రెండు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారట. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను దృష్టిలో మేకర్స్ సెట్స్ లోనే చాలా మేర షూటింగ్ చేయాలనీ భావిస్తున్నారట. ఇక ఈ చిత్రానికి జీవీ ప్రకాష్ సంగీతం అందిస్తుండగా ప్రిన్స్ మూవీస్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

## 'జెర్సీ' హిందీ రీమేక్ డైరెక్ట్ ఓటీటీలో రిలీజ్ కానుందా..?



తెలుగులో సక్సెస్ అయిన "జెర్సీ" చిత్రాన్ని హిందీలో రీమేక్ చేస్తున్న సంగతి తెలిసిందే. క్రికెట్ నేపథ్యంలో నాని హీరోగా తెరకెక్కిన ఈ ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామాని బాలీవుడ్ హీరో షాహిద్ కపూర్ తో రీమేక్ చేస్తున్నారు. మాతృకను డైరెక్ట్ చేసిన గౌతమ్ తిన్ననూరి ఈ సినిమాతో హిందీ ఇండస్ట్రీలో అడుగుపెడుతున్నాడు. గీతా ఆర్ట్స్ సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేయేషన్స్ - సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్స్ పై ఈ సినిమా రూపొందుతోంది. ప్రముఖ బాలీవుడ్ నిర్మాత అమన్ గిల్ తో కలిసి అల్లు అరవింద్ - దిల్ రాజు - సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న హిందీ 'జెర్సీ' చిత్రాన్ని దీపావళి సందర్భంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అయితే ఇప్పుడు లేటెస్టుగా ఈ సినిమాని డైరెక్ట్ ఓటీటీ రిలీజ్ చేసే అవకాశాలు ఉన్నాయని బీ టౌన్ వర్గాలు అంటున్నాయి. కోవిడ్ నేపథ్యంలో బాలీవుడ్ మార్కెట్ పూర్తిగా దెబ్బతినింది. కరోనా ఫస్ట్ వేవ్ నుంచి బయటపడి టాలీవుడ్ లో సినిమాలు రిలీజ్ చేసినప్పుడు కూడా అక్కడ కొత్త చిత్రాలు రిలీజ్ చేయడానికి సంకోచించారు. ఇప్పుడు సెకండ్ వేవ్ విజృంభిస్తోంది. వైరస్ ప్రభావం కాస్త తగ్గి థియేటర్స్ లో సినిమాలు విడుదల చేసినా అక్కడి జనాలు వస్తారనే గ్యారెంటీ అసలే లేదు. వాస్తవనికి బాలీవుడ్ మార్కెట్ మేజర్ షేర్ మల్టీప్లెక్స్ ల నుంచి వస్తుంది. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో దాని గురించి ఇంకొన్నాళ్లు మర్చిపోవాల్సిందే. ఇవన్నీ పరిగణనలోకి తీసుకుని హిందీ 'జెర్సీ' చిత్రాన్ని డైరెక్ట్ ఓటీటీ రిలీజ్ చేస్తే ఎలా ఉంటుందనే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా రైట్స్ ని దక్కించుకోడానికి జీ స్టూడియో వారు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. కాగా 'జెర్సీ' చిత్రంలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తుండగా.. షాహిద్ కపూర్ తండ్రి పంకజ్ కపూర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. సాచెట్ పరంపర - తానిష్ బాగ్చి ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. జాన్ స్టీవర్ట్ ఎడూరి బ్యాగ్రౌండ్ స్కోర్ ఇస్తున్నారు. అనిల్ మెహతా సినిమాటోగ్రఫీ అందించగా.. రితేష్ సోని ఎడిటింగ్ వర్క్ చేస్తున్నారు.

# కింగ్ నాగ్ సినిమాలో బాలీవుడ్ యాక్ట్రెస్..!



టాలీవుడ్ ఇండస్ట్రీలో ఎల్లప్పుడూ కొత్తదనం కోరుకునే హీరోలలో అక్కినేని నాగార్జున ఒకరు. అలాగే ప్రస్తుతం ఉన్నటువంటి సీనియర్ హీరోలలో ది మోస్ట్ హ్యాండ్సమ్ హీరో నాగ్ అనే చెప్పాలి. ఇటీవలే వైల్డ్ డాగ్ సినిమాతో ప్రేక్షకులను పలకరించిన నాగ్.. ఇప్పుడు భారీ యాక్షన్ సినిమాతో అలరించేందుకు సిద్ధం అవుతున్నాడు. పిఎస్వి గరుడవేగ మూవీతో స్టైలిష్ మేకర్ అనిపించుకున్నాడు డైరెక్టర్ ప్రవీణ్ సత్తారు. ఆ సినిమాతో తనలోని మరో యాంగిల్ బయటికి తీసాడు సక్సెస్ అందుకున్నాడు. ఎన్నడూ లేనివిధంగా ఆ సినిమాలో హీరో రాజశేఖర్ ను కొత్తగా చూపించాడు. ప్రస్తుతం ప్రవీణ్ సినిమాలో పరిగెత్తడానికి కింగ్ నాగ్ వంతు రానే వచ్చింది. ఇప్పటికే నాగార్జునను ఈ సినిమాలో చాలా స్టైలిష్ గా చూపెందుకు క్యారెక్టర్ డిజైన్ చేసాడట. ఇప్పటికైతే వీరిద్దరి కాంబినేషన్ మూవీ పై అంచనాలు భారీగానే నెలకొన్నాయి. అలాగే ప్రస్తుతం ఇండస్ట్రీలో కొన్ని వార్తలు హల్చల్ చేస్తున్నాయి. ఇదివరకే షూట్ ప్రారంభించి నాగ్ - ప్రవీణ్ మూవీని సెట్స్ పైకి తీసుకెళ్లారు. ఈసారి నాగ్ తో హై వోల్టేజ్ యాక్షన్ ఎపిసోడ్స్ ప్లాన్ చేస్తున్నారట మేకర్స్. ఈ సినిమాలో నాగ్ ఎక్స్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నట్లు టాక్. ప్రస్తుతం ఆ పాత్రకోసం నాగ్ చాలా మేకోవర్ అయ్యాడట. అయితే తాజాగా ఈ సినిమా గురించి మరో వార్త హల్చల్ చేస్తోంది. ఈ సినిమాలో నాగ్ చెల్లి క్యారెక్టర్ లో బాలీవుడ్ యాక్ట్రెస్ గుల్ పనాగ్ నటించనున్నట్లు సమాచారం. ఇటీవలే ఆమెతో మేకర్స్ చర్చలు జరుపగా ఆమె నుండి రెస్పాన్స్ సానుకూలంగా వచ్చిందని.. ఆమె కూడా ఈ సినిమాలో భాగం అవుతున్నందుకు హ్యాపీగా ఉందంటూ కథనాలు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ హీరోయిన్ కాగా.. అనిఖా సురేంద్రన్ కీలకపాత్రలో కనిపించనున్నట్లు టాక్. ఈ హై వోల్టెజ్ యాక్షన్ సినిమాను నారాయణదాస్ నారంగ్ పి.రామ్మోహన్ రావు శరత్ మరార్ లు సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



## అప్పుడు నేను చేసిందే ఇప్పుడు స్టార్ లు చేస్తున్నారు:ముమైత్

తెలుగు ప్రేక్షకులకు ఐటెం సాంగ్స్ అంటే గుర్తుకు వచ్చే పేర్లు జయమాలిని జ్యోతి లక్ష్మి... ఆ తర్వాత జనరేషన్ వారికి సిల్క్ స్మిత.. డిస్కో శాంతి ఇక కొన్ని సంవత్సరాల క్రితం వారికి ఐటెం సాంగ్ అంటే ముమైత్ ఖాన్ గుర్తుకు వచ్చేదనడంలో సందేహం లేదు. ఇప్పుడు ప్రేక్షకులు ఐటెం సాంగ్స్ అంటే ఠక్కున గుర్తు చేసుకునేందుకు ఎవరు లేరు. ఎందుకంటే హీరోయిన్స్ పలువురు కూడా ఐటెం సాంగ్స్ చేస్తున్నారు. తాజాగా ఆ విషయమై ముమైత్ ఖాన్ చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇప్పటికింకా నావయసు.. అంటూ ముమైత్ ఖాన్ చేసిన డాన్స్ తో దాదాపు పదేళ్ల పాటు ఇండస్ట్రీలో ఒక ఊపు ఊపేసింది. కాని ఈమధ్య కాలంలో మాత్రం ఆమెకు ఆఫర్లు రావడం లేదు. దాంతో డాన్స్ షోల్లో కనిపిస్తూ సందడి చేస్తూ వస్తోంది. డాన్స్ ప్లస్ లో జడ్జ్ గా వ్యవహరిస్తున్న ముమైత్ ఖాన్ కొన్ని విషయాల్లో మరీ బోల్డ్ వ్యాఖ్యలు చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తూ వస్తోంది. ముమైత్ మెంటర్ గా వ్యవహరిస్తున్న టీమ్ సిల్క్ స్మిత పాటకు డాన్స్ చేశారు. ఆ సమయంలో ముమైత్ కన్నీరు పెట్టుకుంది. తనకు సిల్క్ స్మిత అంటే ఇష్టం.. ఆమె ఇన్స్పిరేషన్ తోనే నేను ఇండస్ట్రీలో అడుగు పెట్టారు. గతంలో నేను స్పెషల్ సాంగ్స్ చేసిన సమయంలో కొందరు నన్ను తీవ్రంగా విమర్శించే వారు. కాని ఇప్పుడు స్టార్ హీరోయిన్స్ ఆ స్పెషల్ సాంగ్స్ చేస్తూ ఉంటే వాటిని చూసి ఎంజాయ్ చేస్తున్నారంటూ ఎమోషనల్ అయ్యింది. ముమైత్ ఖాన్ స్టార్ హీరోయిన్స్ ఐటెం సాంగ్స్ ను చేస్తున్నారంటూ ఇండైరెక్ట్ గా కౌంటర్ వేసింది. ఇప్పుడు వారు చేస్తుంటే ఎంజాయ్ చేసిన కొందరు మమ్ములను మాత్రం విమర్శించే వారు అంటూ ఆలోచింపజేసే విధంగా వ్యాఖ్యలు చేసింది.

## 1000 కోట్ల ప్రాజెక్టులు పూర్తి చేశాక ప్రభాస్ ఏడాది రెస్ట్!



బాహుబలి సక్సెస్ తో పాన్ ఇండియా స్టార్ గా ఎదిగిన రెబల్ స్టార్ ప్రభాస్ తదుపరి ప్రాజెక్ట్ లను అదే స్థాయిలో ప్లాన్ చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ మూడు పాన్ ఇండియా సినిమాల్లో నటిస్తున్నాడు. 150 కోట్ల బడ్జెట్ తో రాధేశ్యామ్ తెరకెక్కుతోంది. మరో 150 కోట్ల బడ్జెట్ తో ప్రశాంత్ నీల్ సలార్ చిత్రీకరణ సాగుతోంది. 300 కోట్ల వ్యయంతో తెరకెక్కుతోన్న ఆదిపురుష్ 3డిలో నటిస్తున్నాడు. ఈ మూడు చిత్రాలపైనా భారీ అంచనాలున్నాయి. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు అంచనాల్ని అమాంతం పెంచాయి. ప్రస్తుతం ఈ మూడు సినిమాలు ఆన్ సెట్స్ లోనే ఉన్నాయి. రాధేశ్యామ్ కొద్దిపాటి పెండింగ్ చిత్రీకరణలు పూర్తి చేసి తదుపరి రిలీజ్ కి సిద్ధం చేయాల్సి ఉంది. కరోనా సెకండ్ వేవ్ వల్ల ఇది వాయిదా పడింది. సలార్- ఆదిపురుష్ ప్రస్తుతం చిత్రీకరణల దశలో ఉన్నాయి. అలాగే మహానటి దర్శకుడు నాగ్ అశ్విన్ తో ఓ సైన్స్ ఫిక్షన్ చిత్రాన్ని ప్రారంభించాల్సి ఉంది. దాదాపు 400 కోట్ల బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాధేశ్యామ్ ని రిలీజ్ చేయడంతో పాటు మిగతా మూడు సినిమాలకు ప్రభాస్ మూడేళ్ల పాటు సమయం వెచ్చిస్తున్నాడు. దాదాపు 1000 కోట్ల బడ్జెట్ ని వీటన్నిటి కోసం ఖర్చు చేయనున్నారు. ప్రస్తుతం కరోనా కారణంగా షూటింగ్ లు ఆగిపోయినా పరిస్థితులు అదుపులోకి వచ్చిన తర్వాత వీలైనంత త్వరగా సెట్స్ లో ఉన్నవి పూర్తి చేయాలన్నది ప్లాన్. వీటి షూటింగ్ లు పూర్తయిన తర్వాత ఏడాది పాటు ప్రభాస్ విశ్రాంతి తీసుకోనున్నాడని సమాచారం. అనంతరం తదుపరి సినిమాల వివరాలు ప్రకటించే అవకాశం ఉంటుంది. ఇక రాధే శ్యామ్ ని ఇదే ఏడాది రిలీజ్ చేయాలని భావించినా సెకండ్ వేవ్ వల్ల రిలీజ్ తేదీపై స్పష్టత రాలేదు. ఈ ఏడాది జూలైలో రిలీజ్ కావాల్సినది వాయిదా పడింది. ఇక సలార్ వచ్చే ఏడాది ఏప్రిల్ లో.. ఆదిపురుష్ని అదే ఏడాది ఆగస్టులోనూ రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. కానీ అప్పటికి కరోనా విలయం ఇప్పటి పరిస్థితులు అదుపులోకి వస్తేనే ఇదంతా సాధ్యమవుతుంది. లేదంటే డార్లింగ్ ప్లానింగ్ లో మార్పులు చోటు చేసుకునే ఛాన్స్ ఉంది.

# 'మినీ ఫ్రాక్'లో క్యూట్ పాన్ ఇండియా క్రష్..!



ప్రస్తుతం సినీ ఇండస్ట్రీలో గాని సోషల్ మీడియాలో గాని సెన్సేషన్ అవుతున్న హీరోయిన్ ఎవరైనా ఉన్నారంటే అది యంగ్ బ్యూటీ రష్మిక మందన. ఈ కుర్రభామను ఆరాధించే వారు దేశవ్యాప్తంగా మిలియన్స్ లో ఉన్నారు. అయితే అందులో అందరూ రష్మికను ఆరాధిస్తున్నట్లు నేరుగా చెప్పకుండా సీక్రెట్ గా ఫాలో చేసేవారు కూడా మిలియన్స్ లోనే ఉన్నారు. అయితే మొన్నామధ్యలో ఓ సీక్రెట్ ఆరాధించే వ్యక్తి గురించి కూడా పోస్ట్ పెట్టి షాకిచ్చింది అమ్మడు. కానీ ఆ వ్యక్తి ఎవరనేది బయటపెట్టలేదు. ఎందుకంటే అది సీక్రెట్ అని ముందే చెప్పింది కాబట్టి. కానీ ఫ్యాన్స్ ఊరుకుంటారా! అసలే అందంగా ఉంది. అందులోను అభిమాన హీరోయిన్.. మరి ఫ్యాన్స్ అన్నప్పుడు ఆ మాత్రం హీరోయిన్ గురించి ప్రతి విషయం ఆసక్తిగానే ఉంటుంది. ఇటీవలే అమ్మడు పుట్టినరోజు జరుపుకుంది. ఆ రోజు రష్మికకు ఓ స్పెషల్ రింగ్ గిఫ్ట్ వచ్చింది. అప్పటినుండి ఫ్యాన్స్ లో ఒకటే ఆరాటం. ఆ పంపింది ఎవరు రష్మిక అయితే ప్రస్తుతం సింగిల్. మరి ఈ సీక్రెట్ లవ్ సింబల్స్ ఏంటి.. అంటూ తెగఆలోచనలో పడ్డారు. కానీ అమ్మడు మాత్రం హాయిగా తనపని తాను చేసుకుంటోంది. ప్రస్తుతం అమ్మడు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ అయిపోయింది. ఎందుకంటే ఇటు తెలుగు తమిళ కన్నడ భాషలతో పాటు బాలీవుడ్ ఇండస్ట్రీలో కూడా రెండు సినిమాలు చేస్తోంది. అలాగే త్వరలో పాన్ ఇండియా స్టార్డం అందుకోనుంది రష్మిక. ఎలాగంటే.. పుష్ప సినిమాతో. స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ అది. సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో రష్మిక పక్కా పల్లెటూరు అమ్మాయిగా కనిపించనుంది. ఇదిలా ఉండగా.. సోషల్ మీడియాలో ఎల్లప్పుడూ లేటెస్ట్ ఫోటోస్ పోస్ట్ చేస్తుంటుంది రష్మిక. తాజాగా అమ్మడి ఫోటోస్ ఇన్స్టాగ్రామ్ వేదికగా వైరల్ అవుతున్నాయి. ఆ ఫోటోలో అమ్మడు బేబీ పింక్ కలర్ మినీ ఫ్రాక్ ధరించి చాలా క్యూట్ గా పోజిచ్చింది. పప్పి పోజులో కూడా చాలా క్యూట్ గా ఉంది రష్మిక. ప్రస్తుతం అమ్మడిని అలా చూస్తూ ఫ్యాన్స్ లైక్స్ వర్షం కురిపిస్తున్నారు. ప్రస్తుతం రష్మిక పుష్పతో పాటు బాలీవుడ్ డెబ్యూ మూవీ 'మిషన్ మజ్ను' సినిమాలో నటిస్తోంది.

# ఈ కష్ట కాలంలో అనేక మందికి అండగా హీరో నిఖిల్.!



మన టాలీవుడ్ తన సినిమాలతో మంచి బెంచ్ మార్క్ ను సెట్ చేసుకున్న యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నిఖిల్ ఇప్పుడు కూడా పలు ఇంట్రెస్టింగ్ చిత్రాలతో బిజీగా ఉన్నాడు. కానీ మళ్ళీ కరోనా సెకండ్ వేవ్ విజృంభిస్తుండడంతో తన సినిమా షూటింగ్ నుంచి కొంత కాలం విరామం తీసుకున్నాడు. మరి అలాగే ఈ కష్ట కాలంలో సైలెంట్ గా ఉండకుండా తన శాయశక్తులా కష్టాల్లో ఉన్నవారికి తన వంతు సాయం అందిస్తున్నాడు. ఎవరికైనా రక్తం అవసరం అయితే అరేంజ్ చేస్తున్నాడు ఆర్థికంగా ఎవరికైనా సాయం కావాలి అంటే పంపుతున్నాడు. అలాగే ఆక్సిజెన్ సిలిండర్లు నుంచి అవసరైన మెడిసిన్స్ వరకు కూడా నిఖిల్ సిద్ధార్థ్ తన వంతు సాయం అందిస్తూ సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు అందరితో టచ్ లో ఉంటున్నాడు. మరి ఈ సమయంలో ఎందరికో సాయం చేస్తున్న నిఖిల్ గ్రేట్ మూవ్ ను మెచ్చుకొని తీరాల్సిందే.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989